# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 5, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


## మట్టి గణపతులను పూజించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగం, ప్రభాతవార్త: పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పూజించాలనే పోస్టర్లను జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆవిష్కరించారు.

2లో...

## ఎదురుకాల్పుల్లో నేలకొరిగిన
# మావోయిస్టు అగ్రనేత ఎసోబు





- బస్టర్ జోన్ సబ్ కమిటీ సభ్యుడు
- జగన్‌పై 25 లక్షల రివార్డు
- 35ఏళ్ల ప్రస్తానం.. ఆకులా.. నేల రాలిపోయింది
- ధృవీకరించిన చత్తీస్‌ఘడ్ ఐజి సందర్రాజన్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: మావోయిస్టు మొదటి తరం అగ్రనేతల్లో ఒకరైన బస్టర్ జోన్ సబ్ కమిటీ సభ్యుడు ఎసోబు(జగన్) మాచర్ల ఎసోబు అలియాస్ జగన్ రణదేవ్ దాదా.. మంగళవారం చత్తీస్‌ఘడ్ దంతెవాడ-బీజాపూర్ దండకారణ్యంలో పోలీసులకు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో నేలకొరిగిపోయిన విషయాన్ని బుధవారం చత్తీస్‌ఘడ్, బస్తర్ ఐజి సుందర్‌రాజన్ ధృవీకరించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నాటి పీపుల్స్ వార్ పార్టీలో ఉత్తర తెలంగాణ ప్రాంతం ఉమ్మడి వరంగల్ జిల్లా ఖాజీపేట మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన మాచర్ల ఎసోబు గత 35 సంవత్సరాల క్రితం రాడికల్ స్టూడెంట్ యూనియన్ నాయకునిగా విప్లవ పార్టీలో అరంగేట్రం చేసి పీపుల్స్‌వార్ దళసభ్యునిగా ఆనాడు బాధ్యతలు స్వీకరించి అంచెలంచెలుగా మావోయిస్టు ఉద్యమంలో డివిజన్, జిల్లా, రాష్ట్ర కమిటీలతో పాటు మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యునిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ.. కేంద్ర మిలటరి ఇంచార్జిగా మహా రాష్ట్ర, చత్తీస్‌ఘడ్ బాడర్ ఇంచార్జిగా విధులు నిర్వర్తిస్తున్నాడు.

2లో..



## సిరిసిల్లలో పవర్‌లూం క్లస్టర్‌ను
# మంజూరు చేయండి

- యారన్ డిపోను ఏర్పాటు చేయాలి
- సబ్సీడిని 80 శాతానికి పెంచండి
- పావలా వడ్డీకే రుణాలు అందించాలి
- కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను కలిసిన బండి సంజయ్
- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్

సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త : సిరిసిల్లలో పవర్‌లూం క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు.

2 లో..






### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### జిల్లా వ్యాప్తంగా ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## క్రాప్ లోన్ రెన్యూవల్ ప్రక్రియ
# వేగవంతంగా పూర్తి చేయాలి



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రుణ మాఫీ పొందిన రైతుల క్రాప్ లోన్ రెన్యూవల్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, రేషన్ కార్డు లేని వారి కుటుంబ సభ్యుల వివరాలకు సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.




# మట్టి గణపతులను పూజించాలి

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పూజించాలనే పోస్టర్లను జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపైనా ఉందని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసే విగ్రహాలు నీటిలో కరగడానికి చాలా సంవత్సరాలు పడుతుందని తెలిపారు. చెరువు మట్టితో తయారు చేసే విగ్రహాలు నీటిలో తొందరగా కరగడంతో పాటు రైతులు మేలు చేకూరుతుందని అన్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 8 అంగుళాల పరిమాణం గల మట్టి గణపతులను ప్రజలకు అందించాలని సూచించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతుల ప్రతిష్ఠ ప్రయోజనాల గురించి తెలిపే పోస్టర్లను పలు చోట్ల ప్రదర్శిస్తామని మండలి ఈఈ బి.భిక్షపతి, ఎఈ సీహెచ్.వీరేష్ తెలిపారు. ప్రతి జిల్లాకు రెండు వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.



## సిరిసిల్లలో పవర్‌లూం క్లస్టర్‌ను మంజూరు చేయండి



మొదటి పేజీ తరువాయి...

ఢిల్లీలో గిరిరాజ్ సింగ్‌ను బండి సంజయ్ బుధవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. పవర్‌లూం క్లస్టర్ మంజూరుతో పాటు నేషనల్ హ్యాండ్లూం డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో నేతన్నలు కొనుగోలు చేసేందుకు అవసరమైన ముడిసరుకు డిపో (యారన్ డిపో)ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ముడిసరుకు ఖర్చుల కారణంగా నేతన్నలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ నేపథ్యంలో సబ్సిడీని 80 శాతం మేరకు పెంచాలని గిరిరాజ్ సింగ్‌ను కోరారు. సిరిసిల్లలో పవర్‌లూం క్లస్టర్‌ను ఏర్పాటు చేయడం ద్వారా వేలాది మంది నేత కార్మికులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రధానంగా యంత్రాల ఆధునీకరణతో పాటు ఉత్పాదకతను, కార్మికుల మధ్య ఆరోగ్యమైన పోటీ తత్వాన్ని పెంచుతుందన్నారు. నాణ్యమైన వస్త్రాలను అందించడంతో పాటు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు మెరుగు పడుతాయని తెలిపారు. అలాగే యారన్ డిపో ఏర్పాటుతో సిరిసిల్లలో నేత కార్మికులకు ముడి సరుకులు సులబంగా తక్కువ దరకు లభిస్తాయని బండి సంజయ్ వివరించారు. ప్రస్తుతం నేత కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని పెరిగిన ఖర్చులతో ముడిసరుకులను కూడ కొనుగోలు చేయడం కష్టంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఇస్తున్న సబ్సిడీని 80 శాతానికి పెంచడంతో పాటు పావలా వడ్డీకే రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి గిరిరాజ్‌ను సంజయ్ కోరారు. బండి సంజయ్ విజ్ఞప్తితో మంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించి యారన్ డిపో ఏర్పాటుతో పాటు పవర్‌లూం క్లస్టర్ మంజూరుపై చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. 80 శాతం సబ్సిడీ, పావలా వడ్డీకే రుణాలు అమలు సాధ్యాసాధ్యాలపై ఉన్నతాధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని బండి సంజయ్‌కు కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తెలిపారు.

# ఎదురుకాల్పుల్లో నేలకొరిగిన మావోయిస్టు అగ్రనేత ఎసోబు





మొదటి పేజీ తరువాయి...

పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నాటి పీపుల్స్ వార్ పార్టీలో ఉత్తర తెలంగాణ ప్రాంతం, ఉమ్మడి వరంగల్ జిల్లా ఖాజీపేట మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన మాచర్ల ఎసోబు గత 35 సంవత్సరాల క్రితం రాడికల్ స్టూడెంట్ యూనియన్ నాయకునిగా విప్లవ పార్టీలో అరంగేట్రం చేసి, పీపుల్స్‌వార్ దళసభ్యునిగా ఆనాడు బాధ్యతలు స్వీకరించిన ఎసోబు అంచెలంచెలుగా మావోయిస్టు ఉద్యమంలో డివిజన్, జిల్లా, రాష్ట్ర కమిటీలతో పాటు మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యునిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ.. కేంద్ర మిలటరి ఇంచార్జిగా మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ బాడర్ ఇంచార్జిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఎన్నో దాడుల్లో.. ఎన్నో సంఘటనల్లో పాల్గొన్న ఎసోబు మంగళవారం స్పెషల్ పార్టీ డిఆర్జీ బలగాల ఎదురుకాల్పుల్లో ఏకే 47తో పోరాడి, వందటాకులా నేలరాలిపోయిండు.. మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకత్వంతో పాటు తెలుగు రాష్ట్రాల మావోయిస్టు నేతలతో మంచి సంబంధాలు కల్గిన ఎసోబు ఎదురుకాల్పుల్లో మృతి చెందిన సంఘటనను పోలీసులు ధృవీకరించడంతో ఆయన పుట్టి పెరిగిన స్వగ్రామం టేకుల గూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ మధ్య కాలంలో పోలీసులకు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యున్ని మావోయిస్టు పార్టీ కోల్పోవడం ఆ పార్టీకి భారీ నష్టంగానే పరిగణించవచ్చు.. మూడు గంటల పాటు జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు యూనిఫాం ధరించిన మహిళా నక్సలైట్లతో పాటు ముగ్గురు మావోయిస్టులలో కేంద్ర కమిటీ నాయకుడు మృతి చెందడంతో స్పెషల్ పార్టీ పోలీసులు బలగాలు గొప్ప విజయంగా భావిస్తున్నాయి. తొమ్మిది మృతదేహాలను స్వాధీనం చేసుకుని, పోలీసు అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నారు. సంఘటన స్థలంలో పెద్ద మొత్తంలో ఆధునాతన ఆయుధాలు, ఎల్ఈడి మైన్స్, కిట్ బ్యాగులో, వారి నిత్యవసర వస్తువులు పోలీసులకు లభించాయి. దురుకాల్పుల్లో గాయపడి తప్పించుకుపోయిన మావోయిస్టుల కోసం స్పెషల్ పార్టీ పోలీసు బలగాలు దండకారణ్యంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

## క్రాప్ లోన్ రెన్యూవల్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో జిల్లాలోని రుణ మాఫీ పొందిన రైతుల క్రాప్ లోన్ రెన్యూవల్, ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధి, రేషన్ కార్డు లేని వారి వివరాల సేకరణపై సంబంధిత వ్యవసాయ, బ్యాంక్, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రుణ మాఫీ పొందిన రైతుల క్రాప్ లోన్ రెన్యూవల్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, రుణ మాఫీ కానీ రైతుల ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్‌లో వ్యక్తి పేరు, చిరునామాలపై వెంటనే ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత వ్యవసాయ, బ్యాంక్ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లాలోని మండలస్థాయి అధికారులతో రేషన్ కార్డులు లేని వారి కుటుంబ సభ్యుల వివరాలకు సర్వే నిర్వహించి, పూర్తి జాబితాను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఆది రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఎల్‌డిఎం వెంకటేష్, సంబంధిత అధికారులున్నారు.



# నిందితులకు శిక్ష పడటంలో కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** నిందితులకు శిక్ష పడటంలో కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్లు నేరస్తులు శిక్షల నుంచి తప్పించుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి, నేరస్తులకు శిక్షలు పడుటకు కృషి చేయాలని సిపి సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లలో పని చేస్తున్న కోర్టు డ్యూటీ ఆఫీసర్స్, కోర్టు లైసెన్ ఆఫీసర్స్‌తో కమిషనరేట్‌లో సిపి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ డిజిపి ఆధ్వర్యంలో జరిగిన హైలెవల్ కమిటీ మీటింగ్ తరువాత డిజిపి ఆదేశాల మేరకు కోర్టులలో అండర్ ట్రయల్ ఖైదీలని నేరుగా జైలు నుంచి పోలీస్ ఎస్కార్ట్ ద్వారా కాకుండా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రవేశ పెట్టాలని కోర్టు కానిస్టేబుల్స్‌కు సూచించారు. దీని వలన పోలీసుల పని భాగం తగ్గుతుందని, దాని ద్వారా సమయం ఆదా అవుతుందని, నేరస్తులు జైలు నుంచి కోర్టుకు తీసుకు వెళ్లే సమయంలో పారిపోయే అవకాశం కూడా ఉండదని, అన్ని కోర్టులలో విసిల ద్వారానే అండర్ ట్రయల్ ఖైదీలను ప్రవేశ పెట్టాలని, నేరస్తులకు శిక్ష పడే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. బాధితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతీ ఒక్క అధికారి పని చేయాలని సూచించారు.





# దావత్ ఇస్తానని పిలిచి తల్వార్‌తో యువకునిపై దాడి

**- తలపై నకల్ పంచుతో పోట్లు, పలు చోట్ల గాయాలు**
**- కరీంనగర్ ఆసుపత్రికి తరలింపు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



దావత్ ఇస్తానని పిలిచిన ఓ యువకుడు మరో యువకునిపై తల్వార్‌తో దాడి చేసిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... బాధితుని బంధువుల కథనం మేరకు పట్టణంలోని జవహర్ నగర్‌కు చెందిన వేముల చంద్ర ప్రకాస్ ముబైల్ టిఫిన్ సెంటర్ తండ్రితో కలిసి పని చేస్తాడు. పట్టణంలోని సుభాష్ నగర్‌కు చెందిన ఆరేపల్లి సుమన్ రాజ్, వేముల చంద్రప్రకాష్ ఇద్దరు స్నేహితులు. ఇటీ వల వీరిద్దరికి కొన్ని కారణాలతో గొడవలు ఏర్పడ టంతో ఇద్దరి మధ్య మనస్పర్థాలు ఏర్ప డ్డాయి. బుధవారం మధ్యాహ్నాం మూడు ప్రాంతంలో సుమన్ రాజ్, చంద్ర ప్రకాష్‌కు ఫోన్ చేసి దావత్ ఇస్తానని సుబాష్ నగర్‌లోని తన ఇంటికి రమ్మని ఫోన్ చేయగా, చంద్ర ప్రకాష్‌తోపాటు అతని బంధువు



వంశీ ఇద్దరు వెళ్లగా అప్పటికి అక్కడ పది మంది ఉన్నారని, అందరు కలిసి బీర్లతో దావత్ చేసుకొని కాసేపు కాలక్షేపం చేశారని తెలిపారు. కొద్ది సేపటికి వారందరినీ సుమన్ రాజ్ వెళ్లగొట్టి చంద్రప్రకాష్‌తో మాట్లాడాలని ఇంట్లో తలుపులేసి చేతికి నకుల్ పంచ్ తొడిగి చంద్ర ప్రకాష్ తలపై కొట్టగా తీవ్రంగా రక్త స్రావం ఏర్పడిందని అన్నారు. వెంటనే వంశీ తన బంధువులకు ఫోన్ చేసి జరిగిన సంఘటన తెలుపగా, బాధితుని బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లి ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి సీరియస్‌గా ఉండటంతో కరీంనగర్‌కు తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సిఐ సుబ్బా రెడ్డి, ఎస్ఐలు శ్రావణ్ కుమార్, అశోక్ రెడ్డి, శ్రీధర్‌లు చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించారు.

# మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

సారంగాపూర్,ప్రభాతవార్త :



మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన తునికి జగన్ ప్రమాదవశాత్తు మరణించడంతో విషయం తెలుసుకున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అంతకముందు పెంబట్ల గ్రామానికి చెందిన చంది రాజ్‌కుమార్ కోనాపూర్,సిఈవోగా పనిచేస్తున్నాడు.తీవ్ర జ్వరంతో భాధపడుతుండగా కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ మరణించగా విషయం తెలుసుకున్న జీవన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు.రేచపల్లి గ్రామంలో గత వారం క్రితం యాశాల వీరేశం అనారోగ్యంతో మృతి చెందినాడు.వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు.ఆయన వెంట నాయకులు రామచంద్రారెడ్డి,ఆకుల రాజిరెడ్డి, ఆనంద్‌రెడ్డి,బేర మహేష్,మద్దులపల్లి సతీష్,వాసం శ్రీనివాస్,సత్యం తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ఉత్తమ కళాశాలగా పొలాస యూనివర్సీటీ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామానికి చెందిన పొలాస వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల రాష్ట్ర ఉత్తమ కళాశాలగా ఎంపికైంది.మంగళవారం హైదరాబాద్‌లో యూనివర్సీటీలో జరిగిన ఆవిర్భావ వేడుకలో కళాశాల ఎడిఆర్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాస్ అవార్డును అందుకున్నారు.పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.బలరాం వర్సీటి అంబేద్కర్ బెస్ట్ సైంటిస్ట్ అవార్డును టి.పోసు ఉత్తమ భోధనేతర సిబ్బంది అవార్డును అందుకున్నారు.



# అనారోగ్యంతో సింగరేణి కార్మికుడు మామిడి దామోదర్ మృతి

**- నివాళి అర్పించిన రామగుండం ఎమ్మెల్యే**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలో నివాసముండే ఓసిపి 1 ఎలక్ట్రిషియన్ మామిడి దామోదర్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా, భౌతిక కాయాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సందర్శించి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి, దశరథం గౌడ్, తోకల సమ్మయ్య, శ్రీనివాస్, మచ్చి రెడ్డి, రవీందర్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు బండారి సునీత తదితరులున్నారు.

# పర్యావరణ హితానికి మట్టి విగ్రహాలే వినియోగించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా పర్యావరణ హితానికి మట్టి విగ్రహాలే వినియోగించాలని గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ రజనీ దేవి కోరారు. పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో పాఠశాల పోషకులకు మట్టి వినాయక విగ్రహాలను గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ రజనీ దేవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి ప్రతిమను పూజించటం ద్వారా పంచ భూతాలను, వాటి అధిష్టాన దేవతలను పూజిస్తున్నట్లు అన్నమాటని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ ప్యారిస్‌తో తయారు చేసి విగ్రహాలను నిమజ్జనం చేయడం ద్వారా కలుషితం జరుగుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 4 రోజుల జైలు శిక్ష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

వివరాల్లోకి వెళితే రాంగాపూర్‌కు చెందిన వేములవాడ మహేష్(28) మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడపడంతో ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం కేసు నమోదు చేసి సంబంధిత కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి నాలుగు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది.ఇలా మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు.మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతరలివారి ప్రాణాలు పోవడానికి కూడా బాధ్యులు అవుతున్నారు.కావున మద్యం సేవించి వాహనాలు నడపకండి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై సూచించారు.

# అనారోగ్యంతో యువకుడు మృతి

రుద్రంగి, ప్రభాతవార్త.



రుద్రంగి మండల కేంద్రంలో ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లి అనారోగ్యంతో బాధ పడుతూ రెండు రోజుల క్రితం ఇండియాకి వచ్చి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన రుద్రంగి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి గ్రామానికి చెందిన అన్నవేణి స్వామి (35) ఉపాది నిమిత్తం దుబాయ్ దేశం వెళ్లాడు. అక్కడ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ రెండు రోజుల క్రితం దుబాయ్ నుంచి నేరుగా కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవడం జరిగిందన్నారు. అక్కడ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తుండగా, స్వామి మృతి చెందినటుల తెలిపారు. ఉపాది కోసం దుబాయ్ వెళ్లి అనారోగ్యంతో స్వామి మరణించడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మృతుడు స్వామికి భార్య, ఇద్దరు కూతుర్లు, కుమారుడున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో ఇరువురు గాయపడిన సంఘటన బుధవారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని కోళ్లమద్ది గ్రామంలో బైక్ మరియు ఆటో ఢీ కోన్న సంఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న భూపతి మహిపాల్ తలకు తీవ్ర గాయాలు తగిలాయి. ఆటో డ్రైవర్ వేముల మోచయ్యకు స్వల్ప గాయాలు కాగా, వారి ఇరువురిని స్థానికులు ముస్తాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. భూపతి మహిపాల్ ప్రాణపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.

# ఒక్కరోజు జీతాన్ని విరాళమిచ్చిన సంతోష్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలోని స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసే కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న విట్ట సంతోష్ తన ఒక్క రోజు జీతాన్ని సిఎంఆర్ఎఫ్‌క విరాళంగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వరద బాధితుల క్షేమం కోసం చేయూతగా తనకు తోచిన సహాయం ఒక్క రోజు జీతాన్ని అందించినట్లు తెలియపరిచారు.ఈ సందర్భంగా తోటి సిబ్బంది పలువురు అభినందించారు.

# అధికారులు అందుబాటులో ఉండాలి

**జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న జిల్లాకలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త**



జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రయాణాలు చేయవద్దని, వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు జిల్లాలో లోతట్టు గ్రామాల ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేస్తూ శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి, సమీప బంధువుల దగ్గరికి, పునరావాస కేంద్రాల్లోకి పంపడం జరుగుతుందని, వాతావరణ శాఖ సూచనల ప్రకారం రానున్న 3 రోజులు అతి భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ప్రజలు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. అత్యవసర పరిస్థితుల్లో 24 గంటలు పనిచేయు విధంగా ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెం. 6309842395, 08717-293246 లేదా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ సిబ్బంది అత్యవసర సేవల్లో ఉన్నందున ఎలాంటి సెలవులు అనుమతించబడవని తెలిపారు. ప్రజలు విపత్కర పరిస్థితుల్లో ఉన్నారని యంత్రాంగం అన్ని తానై పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. ఎడతెరపి లేని వర్షాల వల్ల జిల్లాలోని అన్ని చెరువులు, వాగులు ప్రమాదకర స్థాయిలో పొంగి పొర్లుతున్నాయని, చెరువులు, వాగులు చూసేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు. గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు చిన్నా, పెద్ద చెరువులు, వాగులు నిండుకుని ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని, పొంగి పొర్లుతున్న చెరువులు, వాగులు, వంకలు చూసేందుకు సెల్ఫీలు, ఫోటోల కోసం ప్రజలు వస్తుంటారని నీటి ప్రవాహం వల్ల ప్రమాదం పొంది ఉందని పడిపోయే అవకాశాలున్నాయని ఎవరూ వెళ్ళొద్దని ఆయన అన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా వుండాలని అన్నారు. మత్స్య కారులు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. అలాగే పశువులను మేతకు బయటికి వదలొద్దని ఆయన తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ముందస్తు ప్రణాళికలతో చేపట్టిన చర్యలల్లో ప్రభుత్వ యంత్రాంగపు విధులను కలెక్టర్ అభినందించారు. పూర్తిగా వర్షాలు వరదలను కలెక్టర్ అభినందించారు. పూర్తిగా వర్షాలు వరదలు తగ్గి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ఇదే పనితీరును కనబరచాలని అన్నారు. విపత్కర పరిస్థితిల్లో ప్రజలు యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. భారీ వరదలు వచ్చే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని నీటి వనరులు అందులోని నీటి నిల్వ పరిస్థితి, చెరువు కట్టలు మొదలవువాటిని అధికారులు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. గోదావరి వరద నీటి మట్టం పెరుగుతోందని, ఈ వరద వల్ల ప్రభావితమయ్యే గ్రామాలు, రహదారుల గురించి, సమాచారం ప్రజలకు చేరవేయాలి. ఆ ప్రాంతంలో రవాణా నియంత్రణ చర్యలు చేపట్టాలి ముంపు ప్రాంతాల ప్రజలు ఎగువ సురక్షిత ప్రదేశానికి తరలించాలి. జిల్లా వైద్యాధికారి, సిబ్బంది, ఇతర ప్రోగ్రామ్ వైద్యులు గ్రామాలను సందర్శించి గ్రామ స్థాయిలో పారిశుద్ధ్య కార్యకలాపాలను పరిశీలించి, గర్భిణీలను గుర్తించి వైద్య సేవలకు ఆసుపత్రులకు తర లించాలి. జ్వరాలు మరియు డెంగ్యూ కేసులను గుర్తించి వైద్య సేవలు అందించాలి. వర్షాలు మరియు పారిశుధ్యం, ఆరోగ్య సమస్యల పరంగా రానున్న 3 రోజులు మరింత క్లిష్టమైనవి. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి తేవాలని ఆదేశించారు.

# నాడు పులి...నేడు చిరుత పులి

**భయాందోళనలో రైతులు, కూలీలు**
**అటవీప్రాంతంలోకి వెళ్లవద్దంటున్న ములుగు అటవీశాఖ అధికారులు**

**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని దట్టమైన అడవుల్లో నాడు పులి సంచారం జరుగగా, నేడు చిరుతపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ములుగు మండలంలోని మదనపల్లి గ్రామ శివారులో అటవీ ప్రాంతంలో చిరుతపులి సంచరించినట్లు ఆ ప్రాంత రైతుల ద్వారా అటవీశాఖ అధికారులకు సమాచారం అందింది. పులి అడుగుల ఆనవాళ్లు సైతం ఉండటంతో అటవీశాఖ అధికారులు వచ్చి వాటి అడుగులను గుర్తించి చిరుతపులిగా గుర్తించారు. అయితే గత మూడు నెలల క్రితం వర్షాకాలం ప్రారంభంలో కాశిందేవిపేట, పత్తిపల్లి అటవీప్రాంతంలో పులి సంచారం జరిగినట్లు రైతుల ద్వారా తెలిసింది. అటవీశాఖ ఉన్నతాధికారులు అడవిలో తిరిగి పులి పంజా గుర్తులను గుర్తించి పులిగా నిర్ధారించారు. ఈ పులి కొత్త గూడ అడవుల నుండి పాకాల అడవుల్లోకి వెళ్లినట్లు అప్పట్లో అధికారులు తెలిపారు. మళ్ళీ ఇప్పుడు తిరిగి సోమవారం చిరుతపులి మదనపల్లి అటవీప్రాంతంలో తిరిగినట్లు గుర్తించారు. నిత్యం వ్యవసాయ పనుల నిమిత్తం అటవీ ప్రాంతంలోకి వెళ్లే ప్రజలను రైతులను, పశువుల కాపరులు, వ్యవసాయ కూలీలను వెళ్లవద్దని అటవీశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉంటే ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం వద్ద సోమవారం సాయంత్రం టూ వీలర్ పై వస్తున్న వ్యక్తికి చిరుత పులి రోడ్డు దాటుతూ అడవిలోకి వెళ్లినట్లు తెలిపారు. ఏదీ ఏమైనా చిరుతపులి బారి నుండి ప్రజలకు ఎలాంటి ఆపాద రాకుండా ఉండేందుకు ములుగు రేంజ్ అటవీశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు.



# హరీష్ రావుపై దాడిని ఖండించిన నాగజ్యోతి

**ములుగు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకులు



తన్నీరు హరీష్ రావు ఖమ్మం జిల్లాలోని వరద బాధితులను పరామర్శించి, వరద సహాయక చర్యలు తీసుకునేందుకు వచ్చిన సందర్భంలో ఆయనపై కాంగ్రేస్ దుర్మార్గులు దాడి చేయడాన్ని తాము ఖండిస్తున్నామని ఆమె తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం చేపట్టి ఢిల్లీ పెద్దల మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదని, మీకు సహాయక చర్యలు చేపట్టేందుకు చాత`కాకుంటే మాకు చెప్పండి మేము చర్యలు తీసు`ంటామని నాగజ్యోతి తెలిపారు. ఇలాంటి దాడులు ఇలాగే కొనసాగిస్తే కాంగ్రేస్ వారిపై తాము కూడా దాడులు చేయాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు వస్తున్న బిఆర్ఎస్ నాయకులపై దాడులు చేయడానికి సమయం వెచ్చించ కుండా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఆమె పేర్కొన్నారు, కాగా తాడ్వాయి మండలంలోని నార్లపూర్ పుట్ట మహేష్ అనే వ్యక్తి పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. అతని కుటుంబానికి రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వెంట ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బిఆర్ఎస్ కాశిందేవిపేట గ్రామ కమిటీ అధ్యక్షులు డా. అమర్ సింగ్ తదితరులు ఉన్నారు.

# కోరుట్ల వార్త



## విద్యుత్ జేఏసీ ఉద్యోగుల నల్లబ్యాడ్జీలు

**కోరుట్ల, ప్రభాతవార్త**



తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ, జేఏసీ పిలుపు మేరకు మూడవ రోజు రూల్ ఆఫ్ రిజర్వేషన్ కొరకు మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని కోరుట్లలో నల్ల బ్యాడ్జీల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు తెడ్డు గంగారాం మాట్లాడుతూ రిజర్వేషన్‌ల కొరకు గత మూడు రోజుల నుండి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండ రాజవీరూ, మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు వెన్నమల్ల శ్రీనివాస్, కొమ్ము సంపత్, కొమ్ము రాజేష్, పూర్ణచందర్, రాజేంద్రప్రసాద్, కిరణ్, తిరుపతి, లక్ష్మణ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు ఎల్లో అలర్టు జారీ చేసిన వాతావరణ శాఖ

**రాబోవు రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**
**- డీఎస్పీ ములుగు నలువాల రవీందర్**

**ములుగు క్రైమ్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మరో రెండు రోజులపాటు ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ సూచన లతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ములుగు సబ్ డివిజన్ డిఎస్పీ రవీందర్ తెలియజేశారు. ఈక్రమంలో డిఎస్పీ రవీందర్ మాట్లాడుతూ ములుగు సబ్ డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని ఎట్టి పరిస్థితుల్లో వాగులలో రిజర్వాయర్లలో చేపల వేటకు వెళ్లకూడదని, వాగులు దాటే ప్రయత్నం అసలు చేయకూడదని ఆకస్మికంగా వరద పెరిగే అవకాశాల ఉన్నాయని భారీ వర్ష సూచన కారణంగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున పశువుల కాపరలు అడవులలోకి వెళ్లకూడదని తడిదనం వలన్ల విద్యుత్ ఘాతానికి లోనయ్యే అవకాశం ఉన్నందున విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని శిథిలావస్థలో ఉన్న నివాసాలలో ఉంటున్న వారు వెంటనే ఖాళీ చేసి తమ బంధువుల ఇళ్లలోకి గాని రక్షణ శిబిరాలలోకి గాని వెళ్లాలని డిఎస్పీ తెలియజేశారు.




## మంత్రి హరీష్ రావుపై దాడి హేయమైన చర్య

**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** మాజీ మంత్రి బిఆర్ఎస్ నాయకులు తన్నీరు హరీష్ రావుపై కాంగ్రేస్ గుండాలు దాడులు చేయడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు, జంపన్న చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య జంపన్న నాయక్ అన్నారు. అతిభారీ వర్షాల కారణంగా కురిసిన వరదలతో ఖమ్మం జిల్లా అతలాకుతలం కావడంతో విషయం తెలుసుకున్న హరీష్ రావు వరద బాధితులను పరామర్శించి సహాయక చర్యలు చేపడుతామని వస్తే స్థానిక కాంగ్రేస్ నాయకులు ఆయన కారుపై రాళ్లతో దాడి చేసి అడ్డుకున్నారని, ఇది ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రకృతి విపత్తులు ఏర్పడ్డప్పుడు రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు సహాయక చర్యలు చేపడతారని, అలాంటి వారిని మనం ప్రోత్సహించాలి కానీ దాడులు చేసి అవమాన పరిస్తే వారికే మంచిది కాదని ఆయన సూచించారు.

# జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**-కేంద్రమంత్రులు పర్యటించాలి**
**-వరద భాధితుల కేంద్రం వెంటనే ఆర్థికసాయం అందజేయాలి**
**-ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో ఖమ్మం మహబూబ్‌నగర్ ప్రాంతాలలో తీవ్ర నష్టం జరిగినందున జాతీయ విపత్తుగా ప్రకటించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో రాష్ట్రం అంతటా వదర ఉదృతితో అతలాకూతలం అవుతుంది అన్నారు.సిఎం రేవంత్ సహకార మంత్రులు సభ్యులు స్థానికంగా పరిస్థితి పరిశీలన చేసి సహాయక చర్యలు చేపట్టాలని నిర్ణయించుకొని ఆ దిశగా ముందుకు వెళ్తున్నారని అన్నారు.ఆర్థిక చేదోడు ఆదుకోవాలనే భవన,ఇండ్లు కూలిపోయిన వరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు,పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేలు,ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టంకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది అన్నారు.దశాబ్ద కాలంలో ప్రకృతి వైపరీత్యాల నష్టంపై ప్రభుత్వం ఆదుకున్న ఉదాంతం నేను గమనించలేదని పేర్కొన్నారు. రోళ్లవాగు వరదతో ఇసుక బ్లీచ్ అయిన ఒక రూపాయి పైస గత ప్రభుత్వం అందించలేదని అన్నారు.కేసిఆర్ స్వయంగా పర్యటించక పోవడం,వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విదేశీ యాత్ర రద్దు చేసుకొని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉండే కని ఎక్స్ వేదికకే పరిమితం అయ్యారని పేర్కొన్నారు.హైడ్రా ఏర్పాటుతో హైదరాబాద్ నగర పరిధిలో జలషాయాలు పరిరక్షణకు చర్యలు గైకొంటే ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్‌లో ఇలాంటి ఉపధ్రవాలు కలగకుండా హైడ్రా లాంటి వ్యవస్థ ఏర్పాటు చర్యలు చేపట్టడం భవిష్యత్ తరాలకు శుభసూచకం అన్నారు.పదివేల ప్రకటన తక్షణసాయం మృతుల కుటుంబాలకు 5 లక్షలు ప్రకటించింది.నష్టం పదివేల కోట్లు ఉంటుందని అంచనా ఉంటుందని పేర్కొన్నారు.పరిహారం కనీసం 5 వేల కోట్ల అయిన గ్రాంట్‌గా కల్పించాలని అన్నారు.కిషన్‌రెడ్డి,బండి సంజయ్‌లు గ్రాంట్ కొరకు చొరవ చూపాలి. కేంద్రమంత్రులు అమిత్‌షాతో తెలంగాణలోని వరద ప్రాంతాలను పరిశీలించి ఆర్థికసాయం చేసేలా బిజెపి నాయకులు ప్రయత్నించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్,కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం,బండ శంకర్,గాజంగి నందయ్య, గాజుల రాజేందర్,చల్‌గల్ రాజేంధర్, కల్లెపల్లి దుర్గయ్య, రాధాకిషన్‌రావు,మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల పనివేళలను శాస్త్రీయంగా నిర్ణయించాలి

**టిఎస్ యుటిఎఫ్ డిమాండ్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

గురుకుల పాఠశాలల పనివేళలు విద్యార్థుల మానసిక వికాసానికి తగిన విధంగా ఉండాలని,ఉపాద్యాయులు ఒత్తిడి లేకుండా పనిచేసేటట్లు నిర్ణయించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్‌సుందర్,అంబటి భూమేశ్వర్,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పౌష్టికాహారలోపం,శారీరక వ్యాయామం లోపం వివిధ మానసిక రుగ్మతలకు దారితీసి ఆత్మహత్యలకు కారణమౌతున్నాయని అన్నారు.గురుకుల సొసైటీల్లో ఒకే పనివేళలను నిర్ణయిస్తూ జీవో నెం.16ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేరుతో ఉత్తర్వులు ఇచ్చారని ఈ టైం టేబుల్ శాస్త్రీయంగా లేదని విద్యార్థులపై ఒత్తిడి పెంచేదిగా ఉందని అన్నారు. కాలకృత్యాలకు,స్నానాలకు కేవలం 15 నిమిషాలు మాత్రమే కేటాయించడం సరికాదని అన్నారు. భోజన విషయంలో టైం టేబుల్ సరిగ్గా లేదని అన్నారు.గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని, ఉపాద్యాయుల టైం టేబుల్ కూడా సరిగ్గా లేదని,ఖాళీ సమయంలో కనీస విశ్రాంతి తీసుకునే అవకాశం కూడా పాఠశాలలో లేదని,నైట్ స్టడీ తర్వాత 9 గంటలకు ఇంటికి వెళ్లాలంటే స్వంత వాహనం ఉంటే తప్ప వెళ్లలేని పరిస్థితి అని,మహిళలకైతే రక్షణ భద్రతాపరమైన



సమస్యలు కూడా ఉన్నాయి.వీటన్నింటిని పరిగణనలోకి తీసుకోవాలని ఉపాద్యాయులు సంతోషంగా ఉంటేనే విద్యార్థులకు సమర్థవంతంగా బోధించగలరన్నారు.

# కరెంట్ లైన్‌మెన్ రంజిత్ సేవలు మరువలేనివి

భీమారం,ప్రభాతవార్త :



గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలోని వాగులో గంట గంటకు వరద నీటి ఉదృతి పెరగడంతో కరెంటు స్తంభాలు వరద ఉధృతికి పడిపోయే దశలో ఉన్న కరెంటు పోల్‌ను గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది అప్పటికప్పుడు మరమ్మత్తులు చేసి విద్యుత్తు స్తంభాలను పునరుద్ధరించారు.అంతటి వరద ప్రవాహంలో విద్యుత్ పునరుద్ధరించి అంతరాయం లేకుండా చేసిన అసిస్టెంట్ లైన్‌మెన్ రంజిత్‌ను గ్రామస్తులు యువకులు సిబ్బంది అభినందించారు.

# మౌలిక వసతుల కోసం స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల మౌలిక సదుపాయాలు పనుల కోసం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి త్వరలో డబుల్ బెడ్‌రూం ఇండ్లకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు.అనంతరం ఇటీవల కురిసిన వర్షాలు నేపథ్యంలో గ్రామానికి అనుకొని ప్రవహిస్తున్న కాలువను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన వెంట కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు







# రాష్ట్రంలో విద్యారంగ స్థితి దయనీయంగా మారింది

**-ఎబివిపి జగిత్యాల జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో ఎబివిపి జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని,నియంత పోకడలు పోవడం లేదన్నారు.గత పాలకులు విద్య రంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారని,ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారన్నారు.ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లు పొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని గత మూడు సంవత్సరాలుగా 7500 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్న ఈ ప్రభుత్వం ఎమి పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరును ఎబివిపి రాష్ట్ర తీవ్రంగా పరగనిస్తున్నాయన్నారు.రాష్ట్రంలో స్కాలర్షిప్ ద్వారా పదిహేను లక్షల పైగా విద్యార్థులు ఆధారపడి చదువుతున్నారు.ఈ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ఇవ్వకుండా పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుంది.పెండింగ్‌లో ఉన్న 7500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర కార్యవర్గ సమావేశాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జి రాపాక నిఖిల్,జస్వంత్,విగ్నేష్,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం

వెల్గటూర్,ప్రభాతవార్త :



జీవో నెంబర్ 317 ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాద్యాయులకు త్వరలోనే సొంత జిల్లాలకు పంపించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని పిఆర్‌టియుఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,బోయినిపల్లి ఆనంద్‌రావులు తెలిపారు.పిఆర్‌టియుటిఎస్ సభ్యత నమోదులో భాగంగా బుధవారం వెల్గటూర్,ఎండపల్లి మండలంలోని పలు పాఠశాలలో పర్యటించి సభ్యత నమోదు చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 317 పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉప సంఘం త్వరలోనే తన నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుందని అన్నారు.నివేదిక ప్రభుత్వానికి అందిన తర్వాత బాధ్యత ఉపాద్యాయులను సొంత జిల్లాలకు పంపిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు నరసింగం,ప్రధాన కార్యదర్శి రవి,అసోసియేట్ అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




సిహెచ్ అఖిలకు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ రూ.12 వేల రూపాయల విలువ గల సిఎంఆర్ఎప్ చెక్కును ఎమ్మెల్యే క్వాంటర్స్‌లో అందించడం జరిగింది. వెంట కౌన్సిలర్ గుర్రం రాము తదితరులు ఉన్నారు.

# పరవళ్లు తొక్కుతున్న ఎగువ మానేరు

### -ఉప్పొంగి ప్రవహిస్తున్న పల్వంవాగు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు పరవళ్లు తొక్కుతుంది. మూడవ రోజు కూడా ప్రాజెక్టుకు వరద తాకిడి తగ్గడంలేదు. ప్రాజెక్టుకు ప్రాణాధారమైన కామారెడ్డి జిల్లా మాచరెడ్డి మండలం పల్వంచ, సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలం కూడవెల్లి వాగు భారీగా ఉప్పొంగి ప్రవహించి తద్వారా వచ్చిన వరద నీరు ప్రాజెక్టులోకి పోటెత్తి చేరుతుంది. మానేరు ప్రాజెక్టు సమీపంలోని రోడ్డుపై నీరు ప్రవహించడంతో దుబ్బాక-కామారెడ్డికి రాకపోకలు నిలిచిపోయాయి. అదేవిధంగా మండల కేంద్రంలోని లింగన్నపేట వాగు పొంగి పోర్లుతుండడంతో వాగు అవతలి గడ్డన ఉన్న గ్రామాల ప్రజలకు మండల కేంద్రానికి వచ్చే రాకపోకలు నిలిచిపోయాయి. సిద్దిపేట నుండి కామారెడ్డికి మండల కేంద్రం ద్వారా వెళ్లాల్సిన బస్సులు చుట్టు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. పొంగి ప్రవహిస్తున్న మానేరును వీక్షించడానికి సందర్శకులు భారీగా తరలివెళ్తున్నారు.



# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను పూజించాలి

### -డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి కోరారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులచే మట్టి వినాయక విగ్రహాలను తయ్యారు చేసే కార్యక్రమం నిర్వహించారు. మట్టి వినాయకులు పూజించి నిమజ్జనం చేయడం ద్వారా నీటి కాలుష్యం జరగకుండా నీటిలోని జీవరాశులు పరిరక్షించబడుతాయని వివరించారు. కళాశాలకు చెందిన ప్రవీణ్, పూజిత, భార్గవి, ప్రవీణ, రేణక తదితర విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయ్యారు చేశారు. కార్యక్రమంలో కళాశాలకు చెందిన అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



# క్రీడల్లో గెలుపోటములను సమానంగా భావించాలి



**ధర్మపురి, ప్రభాతవార్త :**

గెలుపోటములను క్రీడాకారులు సమానంగా భావించాలని ధర్మపురి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాస్ అన్నారు. గత మూడు రోజులుగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వక్షాన స్థానికంగా నిర్వహిస్తున్న ఆటల పోటీలు బుధవారం ముగియగా క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జీ హెచ్‌ఎం కె.నరసింహామూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఇట్టి సమావేశానికి స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆయన సూచించారు. కాగా స్థానిక వ్యాపారి చాద బుచ్చన్న ఈ బహుమతులను స్పాన్సర్ చేశాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జీ కమిషనర్ బాలె గంగాధర్, శానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ ఎస్‌జిఎఫ్ మండల కన్వీనర్ కవిత, మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన పిఈటీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి సన్మానం

**భీమారం, ప్రభాతవార్త :**

భీమారం మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయుడు సంపత్‌కుమార్ 9 సంవత్సరాల నుండి పాఠశాలలో విద్యాబోధనలు చేసి బదిలీల నేపథ్యంలో ఇప్పుడు బదిలీపై వెళ్లడంతో నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు పిల్లలు సన్మాన సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయుడు సంపత్‌కుమార్ మాట్లాడుతూ 9 సంవత్సరాల నుండి గ్రామంలోని యువకులు, స్కూల్ కమిటీ, సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు ఎంపిటిసిలు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు మర్చిపోలేనని గ్రామ ప్రజలతో అనుబంధం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వేణు, శ్వేత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లావణ్య, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అశోక్‌కుమార్, అంగన్వాడీ టీచర్ పల్లవి, పాఠశాల మాజీ చైర్మన్ గంగనర్సయ్య, రఫీ, రాజాబోస్, కాంగ్రెస్‌పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కూరి నరేష్, యువ నాయకులు ఫోటోగ్రాఫర్ రఘు, రఘుచిక్కి, సంజీవ్, బొమ్మెన ప్రశాంత్, వినయ్, అశోక్, పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గండి హనుమాన్ ఆలయంలో పూజాసామాగ్రి విక్రయానికి వేలం

**మెటుపల్లి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త :**

మండలంలోని బండలింగాపూర్ గండి హనుమాన్ ఆలయం ఆవరణలో పూజా సామాగ్రి, కొబ్బరికాయలు, లడ్డు, పులిహోర అమ్ముకానికి ఈ నెల 6న వేలంపాట నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి విక్రమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తేది 01.10.2024 నుండి 30.09.2025 వరకు విక్రయ పరిమితి ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు రూ. ఇరవైవేలు డిపాజిట్ చెల్లించి 6వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు జరిగే వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

# మెట్‌పల్లి వార్త



**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

## కాంగ్రెస్‌లో చేరిక

**మల్లాపూర్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త :**



మండలంలోని సిరిపుర్ గ్రామానికి చెందిన బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి ఒల్లెపు గంగు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బుధవారం మెట్‌పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జువ్వాడి నర్సింగరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సిర్పూర్ మాజీ సర్పంచ్ నల్లబపు రెడ్డి నల్ల శ్రీనివాస్, సోమ నాగార్జున, పెంట శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం

**మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త :**



మెట్‌పల్లి పట్టణంలోగల ఎస్సారెస్పీ క్యాంప్‌లో పోషణ మాసంలో భాగంగా రక్తహీనత గురించి అవగాహన కల్పించడం జరిగింది. పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన ఆకుకూరలు కలర్ ఫుల్ ఆహారంగా ఉండే ఆహారం తీసుకోవడం వలన రక్తహీనతను దూరం చేయవచ్చు అని తెలుపుతూ బరువు తక్కువ ఉన్న పిల్లలను సామ్, మామ్‌లుగా గుర్తించి వారికి ఆకలి పరీక్షలు నిర్వహించే తల్లిదండ్రులకు సంరక్షకులు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. బాలామృతం కోడిగుడ్లు పంపిణీ చేయడం జరిగింది. కిషోర్ బాలికలకు తల్లులకు రక్తహీనత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్పల్లి అర్బన్ సూపర్వైజర్ సిహెచ్ ప్రతిభ మరియు అంగన్వాడీ టీచర్ పి. సుమలత, టి.రజిని, ఆయ కోటమ్మ, తల్లులు పిల్లలు పాల్గొన్నారు..

## వ్యవసాయాధికారులకు సన్మానం

**మెట్‌పల్లి సెప్టెంబర్ 04, ప్రభాతవార్త :**



మెటుపల్లి మండల ఏవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న దీపిక, ఏఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న నరేష్‌లను మెటుపల్లి మున్సిపల్ కౌన్సిలర్ ఒజ్జల బుచ్చిరెడ్డి పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఒజ్జల శ్రీనివాస్, దానవేని గంగారాజం, గంగాధర్, చరణ్ పాల్గొన్నారు.

# ఆర్థిక స్వావలంబన...స్వయం సమృద్ధికి దోహదం

## ఆర్థిక స్వావలంబన...స్వయం సమృద్ధికి దోహదం

**- ఇందిరా మహిళ శక్తి పథకంలో ఆర్థిక ప్రగతి**

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :





ఇందిర మహిళ శక్తి పథకం అర్థిక స్వావలంబన స్వయం సమృద్ధికి దోహదం దోహదపడుతుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ అన్నారు.బుదవారం సమీకృత కార్యాలయంలో ఇందిర మహిళ శక్తిలో భాగంగా మహిళ శక్తి క్యాంటిన్ క్యాంటిన్‌ను ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మహిళలు అర్థికంగా అభివృద్ధి చెందాలని స్వయం సమృద్ధి సాధించాలనే సదుద్దేశంతో ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. మహిళలు పథకాన్ని సద్వినియోగం చేసుకోని అర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మిగతా వారికి ఆదర్శంగా నిలువాలని అన్నారు. జిల్లాలో మూడు యూని ట్లను ప్రారంభిం చుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళను కోటిశ్వరులుగా చేసే లక్ష్యంతో ముందుకు వెళ్లున్నామని ఏట 20వేల కోట్లు వెచ్చించి బ్యాంకు ద్వారా వారి జీవన ఉపాధిని పెంపోదించే కార్యక్రమాన్ని చేపడుతూ మహిళ సాధికారత లక్ష్యంగా ముందుకు పోతున్నామని విప్ తెలిపారు.జిల్లాలో ఇంచుమించు 9985 మహిళ సంఘాలలోని 1లక్ష34వేల 498 మంది సభ్యులు ఉన్న వారిలో ఎవరైతే ఉపాధి పరిశ్రమలు పెట్టుకోవడానికి ముందుకు వస్తున్నారో రాజన్న సిరిసిల్ల జిల్ల పరిధిలో 600 కోట్ల బ్యాంకు స్త్రీనిది రుణాలు ఇప్పించేందుకు పక్కా ప్రణాళిక ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, ఎల్‌డిఎం మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీబెగ్ అదనపు డిఆర్డీవో శ్రీనివాస్, డిపిఎంలు సుధారాణి, పద్మయ్య, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరిత, ప్రధాన కార్యదర్శి రజిత, ఏపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడే ఆదర్శం...

రుద్రంగి, ప్రభాతవార్త.

ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రతిష్టలున్న ప్రముఖులు, ప్రపంచ మేధావులు విశ్లేషించి, కీర్తించిన గొప్ప వ్యక్తి, అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి, జ్ఞానం అనే వెలుగును ప్రసాదించే చైతన్య శిల్పికి ఉదాహరణగా నిలిచిన వ్యక్తి 'ఆది యుగం నుంచి ఆధునిక యుగం వరకు' గుర్తుంచుకొనే వృత్తి చేపట్టిన మహానుభావడు, మన సమాజంలో అమ్మా నాన్నల తర్వాత స్థానంలో ఉన్న గురువు బాధ్యతలు చేపట్టి అ, ఆల నుంచి ఆర్కుట్ వరకు భక్తి నంఁచి బ్లాగుల వరకు వ్యక్తులు వెళ్లేలా, సమాజాన్ని చైతన్య పరిచేలా చేసిన గొప్ప వ్యక్తే 'డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్'.

వారి జన్మదినం అయిన సెప్టెంబర్ 5, జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా వారి జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శం. ఉపాధ్యాయుడు లేదా గురువు అంటే, బ్రతుకు దెరువు కోసం పాఠాలు చెప్పుకునే వ్యక్తి కాదు, బ్రతుకు మార్గాన్ని పాఠశాల నుంచి చూపించే వ్యక్తే గురువు. ఈ రోజు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని దేశమంతా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటోంది. అజ్ఞానమనే చీకటిని తొలగించే వాడే గురువు.

మన సంస్కృతిలో గురువుకి చాలా గొప్ప స్థానం ఉంది. మాతృ దేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ అని అన్నారు పెద్దలు. తల్లిదండ్రుల తరువాత అంతటి వారుగా గురువుని కీర్తించారు. పుట్టినప్పటి నుంచి, జీవితంలో స్థిరపడే వరకు ప్రతి దశలోనూ, ఉపాధ్యాయుడి ప్రమేయం ఎంతైనా ఉంది. జీవిత ప్రస్థానంలో, ప్రతి అడుగు చేయి పట్టుకొని మనల్ని నడిపిచింది మనగురువులే. పాఠాలు చెప్పే ప్రతీ వ్యక్తి ఉపాధ్యాయుడే. ప్రాచీన కాలంలో గురుకులాల్లో గురువకి గురు సేవ చేస్తూ విద్యాభ్యాసం చేసేవారు. నేడు గురు సేవ చేయకున్న గురువుల పాత్ర ఏమి తగ్గలేదు ఇంకా ఎక్కువైంది. ఎలాగంటే ఒకప్పుడు, అయిదేళ్ళ వయసులో బడిలో చేర్పిస్తే, ఇప్పుడు రెండేళ్ల రావడంతోనే చేరుస్తున్నారు. అంటే ఉపాధ్యాయుని ప్రాధాన్యత పెరిగినట్టేగా. ప్రపంచంలో కేవలం ఒక ఉపాధ్యాయుడు మాత్రమే, ఎంతో మంది డాక్టర్లని, మరెంతో మంది ఇంజనీర్లని, శాస్త్రవేత్తలను, మేధావులను, బాధ్యత గల పౌరులను తన లాంటి టీచర్స్‌ను తయారు చేయగలరు. అందుకే గురుబ్రహ్మః, గురు విష్ణుః, గురు దేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మః తస్మైశ్రీ గురవే నమః అన్నారు పెద్దలు. తరతరాలుగా, యుగ యుగాలుగా సనాతన బారతీయ ధర్మాన్ని ప్రపంచానికి సూటిగా, సులభంగా, స్పష్టంగా తెలియజెప్పిన మేధావి, హృదయాన్ని, మేధను సమపాళ్లలో పండించిన ప్రజ్ఞాశాలి, మహా రచయిత రాధాకృష్ణన్, చాణక్యుడు చేతిలో చంద్ర గుప్త మౌర్యుడు, సమర్థ రామదాసు చేతిలో శివాజీ, రామకృష్ణ పరమ హంస చేతిలో వివేకానందుడు ఇలా మన దేశ గురు శిష్యుల పరంపర కొనసాగుతూనే ఉంది. ఇంతటి ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, గురువు జాతి గౌరవాన్ని లోకానికి చాటి చెప్పిన మన దేశ రెండో రాష్ట్రపతి, మేధావి, విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించింది. ప్రతియేటా సెప్టెంబర్ 5న గురువులను గౌరవించుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను మరోమారు గుర్తు చేసుకుందాం.

గురువులను గౌరవిద్దాం... దేశాన్ని ప్రేమిద్దాం...

### ఉపాధ్యాయ దినోత్సవ శుబాకాంక్షలు

**- చెన్నమాధవుని హరినాథ్ రాజు ప్రిన్సిపల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, రుద్రంగి.**



సుద్ద ముక్కల పొడి తమ పొట్ట మింగనా కోరుకుంటారు... విద్యార్థుల భవిష్యత్ రంగులతో నింగిన వారినే అంటారు ఉపాధ్యాయులు... వారిని మించి ఉండెవరు అసాధ్యులు... ఇప్పుడు బ్లాక్ బోర్డుపై గురువులు రాతలు, భవిష్యత్‌లో అవి విద్యార్థుల తలరాతలు... తన తలకు పదను పెట్టి విద్యార్థుల తల రాతను మార్చేది గురువు. ఉత్తమ పౌరులుగా ఎదిగిన తమ విద్యార్థులే తన పరువు... పలక బలపం నుంచి ప్రారంభమై పట్టాలు పొందే వరకు ప్రతి దశలో తాము ఓ పాత్రై.... ప్రయోజకులను చేసి ప్రపంచానికి పరిచయం చేయించడంలో తాము నిరంతరం యాత్రికుడై ఎంత మంది విద్యార్థులకైనా అక్షర జ్ఞానం అందించడానికి అలిసిపోని అక్షయపాత్రై.. నిత్యం నూతన విద్యాకుసుమాలను చేసే వ్యవసాయి... విద్యార్థి అక్షర రాజయ్యేందుకు తామౌతారు సిపాయి... బదులుగా ఎప్పుడు ఆశించరు ఓ రూపాయి... పైఔ చదువులకై నిన్ను వీడినా... నీ విద్యార్థికి కానేప్పుడు నువ్వు పరాయి... అందుకే అంటారు. సంస్కారాలు నేర్పే వాళ్లకు పురస్కారాలెందుకు సష్టాంగ నమస్కారాలు తప్ప.

## ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల, మరియు జూనియర్ కళాశాల విద్యార్థులకు బుధవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు ప్రకాష్. ఆప్తమాలజిస్ట్ పవిత్ర, ఫార్మసీస్టులు విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, కంటికి తీసుకోవల్సిన పలు జాగ్రత్తలు వివరించారు. అందుకు తగిన సూచనలు చేశారు. విద్యార్థులు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లను అధిక శాతంలో తినాలని సూచించారు. మొబైల్, టివీలకు దూరంగా ఉండాలని కోరారు. పాఠశాలలో 6వ తరగతి నుండి 12వ తరగతి చదువుతున్న పలువురు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బొంది రమేష్‌లతో పాటు పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## వర్షానికి కూలిన ఇల్లును సందర్శించిన తహశీల్దార్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



గత మూడు, నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి కూలిపోయిన ఇల్లును తంగళ్ళపల్లి మండల తహశీల్దార్, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. బస్వాపూర్ గ్రామానికి చెందిన గొడిసెల తిరుపతి ఇల్లు భారీ వర్షాలకు కూలింది. ఇల్లు కూలి నిరాశ్రయులైన బాధిత కుటుంబాన్ని తహశీల్దార్, కాంగ్రెస్ నేతలు సందర్శించి మాట్లాడారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్య తీరేలా పరిష్కరిస్తామని అన్నారు. అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, పూర్మని రామ్ లింగారెడ్డి, బైరినేని రాము, బాలసాని శ్రీనివాస్, ఎగుర్ల ప్రశాంత్, గడ్డం చోటు తదితరులున్నారు.

## హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తంగళ్ళపల్లి మండలం టెక్స్‌టైల్ పార్క్‌లో తెలంగాణ స్టేట్ సివిల్ సప్లయిస్ హమాలీ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ ప్రభుత్వం ఒప్పందం ప్రకారం రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్లు పెంచేందుకు అంగీకరించి జీవో విడుదల చేసి, ప్రతి రేఎండు సంవత్సరాలకు ఒకసారి రేట్ల సవరణ చేస్తూ ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ చిత్తశుద్ధితో హమాలీ కార్మికుల శ్రమను గుర్తించి రేట్లు పెంచాలని అన్నారు. ఒప్పందం ప్రకారం 2024 జనవరి నుంచి కొత్త రేట్ల ఒప్పందం జరగాల్సి ఉందని, కావునా కార్మికుల డిమాండ్లను పరిశీలించాలని కోరారు. హమాలీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు రేపు గురువారం కలెక్టరేట్ ముందు చేపట్టే నిరసన కార్యక్రమంలో హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, రాజేష్, మల్లయ్య, శివ లింగం, దేవయ్య, దుర్గయ్య, రాములు తదితరులున్నారు.

## గణేష్ నవరాత్రోత్సవాల సందర్బంగా నేడు శాంతి సమావేశం

ధర్మపురి,ప్రభాతవార్త :

కొద్ది రోజుల్లో నిర్వహించనున్న గణేష్ నవరాత్రోత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకునేందుకు పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 5నర ఎస్‌హెచ్ గార్డెన్‌లో శాంతి సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ మహేష్ తెలిపారు.ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని ఇట్టి సమావేశానికి గణేష్ భక్త మండలి నిర్వాహకులు,ముస్లిం మైనార్టీ నాయకులు,విశ్వహిందూ పరిషత్ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎస్సై కోరారు.

# ఎన్ఆర్ఐ వచ్చిండు.. టెంట్ పీకిళ్లు.. పోలీస్ స్టేషన్‌కు తరలించుళ్లు



- పెసరబండకు సమాధి కడుతున్న అధికారులు, నేతలు



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజల పట్ల సేవకులుగా వ్యవహరించి.. ప్రభుత్వ ఆస్తులను ప్రజల సహకారంతో కాపాడుతూ.. ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు అవసరమైన సమయంలో వినియోగించుకుంటారు.. ఇక్కడ అలా కాదు సుమా..! ఇక్కడ పైసమే పరామత్మ.. ఈ పట్టణంలో డబ్బులేని వాడు దుబ్బుకు గొరగాడు.. నాడు రజాకార్లకు వ్యతిరేకంగా ధైర్యంతో కొట్లాడిన పెసరబండ ప్రజలు.. నేడు డబ్బున్నోడికి.. దుడ్డున్నోడికి బయపడాల్సిన రోజులు వచ్చాయి.. ప్రభుత్వ భూమి పెసరబండ అన్యాక్రాంతం అయిందని, ప్రజాస్వామ్యబద్ధంగా తహసీల్దార్ కార్యాలయం ముందు ఆరురోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వారిపై ఫిర్యాదు చేసిన ఆ ఎన్ఆర్ఐ ఎవరు..? టెంటులు ఎందుకు పీకించారు.. పోలీస్ స్టేషన్‌కు ఎందుకు తరలించారు అంటూ.. పట్టణ ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కొట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ పెసరబండగా పిలవబడే సర్కారు భూమి 22గుంటలు తప్పుడు ధృవీకరణ పత్రాలతో కైవసం చేసుకుని, ఆ పత్రాలనే నిజమైన పత్రాలుగా రుజువు చేసుకోవడానికి ఏడు సంవత్సరాలుగా రెవెన్యూ, పోలీస్, రాజకీయ పార్టీల నేతలతో మంతనాలు జరుపుతూ కోట్లాది రూపాయలు చేతులు తడుపుతున్నారు. జమ్మికుంట గ్రామపంచాయితీని 30 సంవత్సరాల పాటు ఎర్రంరాజు కృష్ణంరాజు, అయన మరణం తర్వాత అప్పటి ఉప సర్పంచ్ కామిశెట్టి మల్లయ్య రెండు సంవత్సరాలు బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత పొనగంటి మల్లయ్య 7సంవత్సరాలు, ఎర్రంరాజు సురేందర్‌రాజు 5 సంవత్సరాలు, మద్దూరి శంకరయ్య 5సంవత్సరాలు సర్పంచులుగా ఈ మేజర్ గ్రామపంచాయితీని ఆనాడు పరిపాలించిన నేతలు. వీరి తదుపరి నగరపంచాయితీగా రూపాంతరం చెందడంతో పోడేటి రామస్వామి మున్సిపల్ చైర్మన్‌గా 4సంవత్సరాలు, శీలం శ్రీనివాస్ 1సంవత్సరం, ఆ తదుపరి మున్సిపాలిటీగా గ్రేడ్ పొందిన తర్వాత తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు 4 సంవత్సరాల 7మాసాలుగా పరిపాలన కొనసాగిస్తున్నారు. ఈ పట్టణాన్ని పరిపాలించిన పై ప్రజా ప్రతినిధులందరికి జమ్మికుంట దాని పట్టణ సరిహద్దుల్లో ప్రభుత్వ భూములపై వారికి సమగ్రమైన అవగాహన, సమాచారం ఉంది. వారి హయాంలో ఇది జమ్మికుంట పట్టణానికి పెసరబండగా పిలవబడిన ప్రాంతం.. ఈ పెసరబండపై కొంత మంది పట్టాభూమి అని, ఆనాడు ఎదురు తిరిగితే.. సర్కారు భూమిగా ఆనాడే చట్టపరంగా నిరూపించి, అనాటి రాష్ట్ర క్యాబినేట్ మినిస్టర్ దివంగత ముద్దసాని దామోదర్‌రెడ్డిచే ఒడ్డెర కులసంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన విషయం ఈ పట్టణాన్ని పరిపాలించిన అన్ని రాజకీయ పార్టీల నేతలకు, అందరి ఆత్మ సాక్షిగా జగమెరిగిన సత్యమే.. ఆనాటి పెసరబండ ప్రభుత్వ భూమి అయినప్పుడు.. ఇనాడు ఏ రాజకీయ నాయకుల పుణ్యామా..? ఏ అధికారుల పుణ్యామా..? అని పట్టాభూమిగా మారింది. 50వేల మంది ప్రజల సొత్తు కల్గిన పట్టణ విలువైన 22గుంటల పట్టాభూమి డబ్బు కల్గిన కబ్జాదారులు, పావులు కదుపుతూ.. సర్కారు భూమిని సొంత భూమిగా నిరూపించడానికి, ప్రయత్నించడాన్ని.. ఈ పట్టణాన్ని పరిపాలించిన నాటి సర్పంచులు, నేటి నగరపంచాయితీ, మున్సిపాలిటీల చైర్మన్‌లు ప్రజల పక్షాన ఇది ప్రభుత్వ భూమి అని, లేదా ఇది ప్రైవేట్ భూమి అని, మమ్ములను సంవత్సరాల తరబడి పరిపాలించిన ప్రజా ప్రతినిధులు మీరు చెప్పలేరా..? ముందుకు రాలేరా.. ఎవరు అడ్డుపడుతున్నారు మీకు...? అంటూ జమ్మికుంట పట్టణ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. మీరంత గాంధీ ముందుకు రండి.. ప్రభుత్వ భూమా... పట్టభూమా... మీరు తీర్పు ఇవ్వండి మన పట్టణ అభివృద్ధి కొరకు మీరంత అహర్నిశలు సంవత్సరాల తరబడి కృషి చేసి, జిల్లాలో ఒక మోడల్ మున్సిపాలిటీగా మీరంత తీర్చిదిద్దిన కష్టం మీ అందరిది కాదా..? అలాంటప్పుడు మీ పాలనలో ప్రభుత్వ భూమిగా మీరంత కాపాడిన ఈ పెసరబండ భూమిని గద్దలు తన్నుకుపోతుంటే.. ప్రజాస్వామ్య సామాజిక కార్యకర్తలు చట్టం ముందు నిరసనలు తెలుపుతూంటే.. మీరందరు చూస్తుండగానే తహసిల్దార్ కార్యాలయం ముందు ఆరు రోజులుగా వారు చేస్తున్న రిలే నిరాహార దీక్షల టెంటును పీకేయడం, వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జమ్మికుంట గాంధీసాక్షిగా జరిగింది. జమ్మికుంట పట్టణంలోని 50 వేల మంది ప్రజల ప్రభుత్వ సొత్తును కాపాడవల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీల నాయకుల భుజస్కందాలపై ఉంది గాక.. ఉంది అంటూ పట్టణ ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. పెసరబండను పూర్తి స్థాయిలో కబ్జా చేసి సమాధి కట్టడానికి తెరవెనుక రాజకీయాలు కొనసాగుతున్నాయని, వాటిని అడ్డుకుంటామని జమ్మికుంట పట్టణ ప్రజలు, ప్రజా సంఘాలు, సామాజిక కార్యకర్తలు, మేధావి వర్గాలు, విద్యార్థి యువజన సంఘాలు తేగేసి చెబుతున్నాయి.

# లైబ్రరీలోని సమస్యలు పరిష్కరిస్తా



జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** లైబ్రరీలోని స్టేషనరీ బుక్స్ తదితర సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో లైబ్రరీని బుధవారం సందర్శించి, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న నిరుద్యోగ యువతతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం జిల్లా దూర ప్రాంతాల నుండి అనేక మంది లైబ్రరీలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ జిల్లా దూర ప్రాంతాల నుండి అనేక మంది లైబ్రరీలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పిస్తాను అన్నారు ఎమ్మెల్యే. లైబ్రరీలో కరెంటు, స్టేషనరీ సమస్య తన దృష్టికి వచ్చిందని సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. 1 కోటి రూపాయలతో నిర్మిస్తున్న లైబ్రరీ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి జిల్లా గ్రంథాలయాన్ని సొంత భవనంలోకి మార్చే విధంగా చొరవ తీసుకుంటానని అన్నారు. జిల్లా కేంద్రంలో బిసి స్టడీ సెంటర్ ఏర్పాటుతో నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే విధంగా స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలని ఫోన్ ద్వారా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఫోన్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ శకుంతల మాజీ లైబ్రరీ డైరెక్టర్ చెట్‌పల్లి సుధాకర్, కౌన్సిలర్‌లు కూసరి అనిల్, ముస్కు నారాయణరెడ్డి, యూత్ నాయకులు కత్రోజ్ గిరి, యంఎ ఆరిఫ్, చిట్ల మనోహర్, జంగిలి శశి, రామకృష్ణరెడ్డి, రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగిస్తున్న మహిళ అభివృద్ధి శిశుసంక్షేమశాఖ

**మెట్పల్లి అర్బన్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త :** జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్ర బృందం వారు జెండర్ స్పెషలిస్ట్ 1. గౌతమి, 2. స్వప్న నిర్వహిస్తున్న 100 డేస్ స్పెషల్ అవేర్నెస్ ఫర్ సంకల్ప్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ ప్రోగ్రాంలో భాగంగా ఈ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా, లింగ సమానత్వం గురించి మరియు లింగ వివక్షత గురించి, మగపిల్లలకి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత గురించి పిఒసియస్ఒ చట్టాల గురించి, భేటీ బచావో భేటీ కూడా గురించి వివరించడం జరిగింది, ప్రతి బాలికను చదివించాలని విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. ఫోన్ అడిక్షన్ గురించి వివరించడం జరిగింది. ఆడపిల్లల పైన వివక్షత, ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి, మరియు చదివించాలి అనే విషయాలు చెప్పడం జరిగింది. హక్కులు చట్టాల గురించి కూడా వివరించడం జరిగింది, మరియు బాలల రక్షణ చట్టం గురించి కెరీర్లో ఎలా ఎదగాలి అనే దాని గురించి వివరించడం జరిగింది సఖి అందించే సేవలు గురించి, సైబర్ నేరాల గురించి, వాటి వలన కలిగే అనర్థాల నుండి ఎలా బయటపడాలి విషయాలు వివరించడం జరిగింది. 181, 1098, 1930 తదితర హెల్ప్‌లైన్స్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.వెంకటేశ్వర్లు కళాశాల బృందం జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం, జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, స్వప్న, సఖి లీగల్ కౌన్సిలర్ లావణ్య గారు పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు బృందం మరియు విద్యార్థినులు పాల్గొనడం జరిగింది.

# 30 నెలల బాలున్ని కాటేసిన విష జ్వరం

- ఎల్లారెడ్డిపేటలో విషాదం - మిన్నంటిన కుటుంబ సభ్యుల రోధనలు



**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన తుడుం హన్స్ అనే 30 నెలల బాలుడు విష జ్వరంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. మంగళవారం ఉదయం జ్వరంతో బాధ పడుతున్న తన కుమారుడు హన్స్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సృజన్ చిల్డ్రన్ ఆసుపత్రికి మంగళవారం రాత్రి తీసుకు వెళ్లగా డాక్టర్ ప్రసాద్ రావు పరిస్థితి విషమంగా ఉందని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని నంగునూర్‌లో గల ప్రతిమ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించగా, అంబులెన్స్‌లో తీసుకెళ్లే క్రమంలో మరణించాడని బాలుని తల్లిదండ్రులు తెలిపారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న తమ కన్న కొడుకు తమ కళ్ల ముందే కన్నుమూయడంతో బాలుని తల్లిదండ్రులు తుడుం రవళి అజయ్‌లో శోకసంద్రంలో మునిగారు. హన్స్ మృతదేహాన్ని కరీంనగర్ నుంచి స్వగ్రామమైన ఎల్లారెడ్డిపేటకు రాత్రికి రాత్రే తీసుకు వచ్చి ఫ్రీజర్‌లో భద్ర పరిచారు. బాలుని మరణంతో ఎల్లారెడ్డిపేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గిద్ద



చెరువు శ్మశాన వాటిక వద్ద అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు రోధనలు మిన్నంటాయి. విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, నాయకులు బందారి బాల్ రెడ్డి, గుండాడి రాంరెడ్డి, జర్నలిస్ట్ సంపత్ కుమార్ పంజా బాలుని తల్లిదండ్రులను పరామర్శించారు. కూలీ పనులు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగుతున్న ఆ దంపతులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు.

# రేషన్ కార్డు లేని రైతులు రుణమాఫీ కోసం ఆన్‌లైన్ లో నమోదు చేసుకోవాలి

- జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి

**జమ్మికుంట, ప్రభాత వార్త:** రేషన్ కార్డు లేని రైతులు రుణమాఫీ కోసం ఆన్‌లైన్ లో నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి అన్నారు. బుధవారం జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో రేషన్ కార్డు లేకుండా రుణమాఫీ కాని రైతుల వివరాలు వ్యవసాయ అధికారులు ఆన్‌లైన్ లో ఎంట్రీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, హుజురాబాద్ ఏడిఏ సునీత పరిశీలించి త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కేడిసిఎంఎస్ ఎరువుల దుకాణంలో ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రజిత, వ్యవసాయ విస్తరణ అధికారులు రాం ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.





కరీంనగర్ వార్త

# పవర్ లూం క్లస్టర్‌ను మంజూరు చేయండి

### -కేంద్ర టెక్స్ టైల్స్ శాఖ మంత్రిని కలిసిన బండి సంజయ్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను కోరారు. బుధవారం ఢిల్లీలో గిరాజ్ సింగ్‌ను కలిసిన బండి సంజయ్ కుమార్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఆయనతో మాట్లాడుతూ.. దీంతోపాటు నేషనల్ హ్యాండ్లూం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నేతన్నలు కొనుగోలు చేసేందుకు అవసరమైన ముడిసరుకు డిపో(యార్న్ డిపో)ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ముడిసరుకు ఖర్చుల కారణంగా నేతన్నలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సబ్సిడీని 80 శాతం మేరకు పెంచాలని, పావులా వడ్డీకే రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బండి సంజయ్ విజ్ఞప్తి పట్ల జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. యార్న్ డిపో ఏర్పాటుతోపాటు పవర్ లూం క్లస్టర్ మంజూరుపై చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని



# ఈడీ కేసు మాఫీ కోసమే ఢిల్లీలో గంగుల పొర్లు దండాలు

### -కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

గ్రానైట్ సంస్థకు సంబంధించిన డ్యూటీ ఎగవేసిన ఈడీ కేసు నుంచి బయటపడేందుకే మాజీ మంత్రి గంగుల కమలాకర్ బీజేపీతో చెట్టపట్టాల్ వేసుకొని తిరుగుతున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. అందుకోసమే వారానికోసారి ఢిల్లీకి వెళ్తున్నారని, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రాపకానికి పొర్లు దండాలు పెడుతున్నారని మండిపడ్డారు. కరీంనగర్‌లో వర్షాలతో ప్రజలు అవస్థలు పడుతుంటే అవేం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని గంగులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి గంగుల కమలాకర్ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తూ బుధవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్‌లో వరదలు ముంచెత్తుతుంటే ఎమ్మెల్యే గంగుల ఎక్కడో సేద తీరుతూ సరదాగా గడుపుతుండడంపై ప్రజలే అసహ్యించుకుంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అవాకులు చవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదని గంగులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. త్వరలో బీఆర్ఎస్ భూకబజ్జాల చిట్టా బయటపడుతుందని, దీంతో తగిన మూల్యం చెల్లించుకోవడం ఖాయమని పేర్కొన్నారు.

# రూ.5 కోట్ల క్లైయిమ్ అందజేసిన టాటా లైఫ్ ఇన్సూరెన్స్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:




కరీంనగర్ టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ ద్వారా రూ.5 కోట్ల క్లైయిమ్ కరీంనగర్‌లో బుధవారం ఇవ్వడం జరిగిందని బ్రాంచ్ మేనేజర్ సూర రామకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.. కరీంనగర్ పట్టణం జ్యోతినగర్‌కి చెందిన అంతగిరి రాజు ఐదు సంవత్సరాల క్రితం టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో 5 కోట్ల కవరేట్ టర్మ్ పాలసీ తీసుకోవడం జరిగిందన్నారు.. ఇటీవలే అతను అనారోగ్యంతో మృతిచెందడని, అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నాట్లు వెల్లడించారు. బుధవారం పాలసీదారు నామిని(భార్య శశికళకు) రూ.5కోట్ల చెక్కును బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణ రెడ్డితో పాటు అసిస్టెంట్ మేనేజర్ వీరస్వామి, ఆదర్శ్ కుమార్, చంద్రశేఖర్, బ్రాంచ్ ప్రతినిధులు నరేందర్ రావు, శ్రీకాంత్, రాజు, సృజన్‌లు చెక్కును అందజేసినట్లు తెలియజేశారు.. టర్మ్ ఇన్సూరెన్స్ ప్రాముఖ్యతను తెలియజేశారు.. ప్రతి కుటుంబ పెద్ద బబాధ్యతగా టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకుని, ఆర్థిక భద్రత పెద్ద బాధ్యతగా టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకుని, ఆర్థిక భద్రత చేకూర్చుకోవాలన్నారు. ప్రతీ కుటుంబానికి ఆర్థిక రక్షణ కల్పించడమే టాటా ఏఐఏ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్టు తెలియజేశారు. ఇన్సూరెన్స్, క్లైయిమ్ విషయంలో అపోహలు నమ్మవద్దని తెలిపారు. నమ్మకమైన కంపెనీ నుండి ఇన్సూరెన్స్ తీసుకోవాలని కోరారు. భర్తను కోల్పోయి దు:ఖంలో ఉన్న అతని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్న టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

## జిల్లా జడ్జి ప్రతిమని కలిసిన చాహత్ జాబ్ పాయ్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్, సేషన్ జడ్జి ప్రతిమని నగరపాలక సంస్థ కమీషనర్ చాహత్ జాబ్ పాయ్ ఐఏఎస్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం జిల్లా కోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నగరంలోని పలు అంశాలపై చర్చించారు.

## ఎమ్మెల్సీని కలిసిన తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల పార్ట్‌టైం ఉద్యోగులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పార్ట్‌టైం అన్న పేరుతో రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా అందరం కూడా అంకితభావంతో పనిచేస్తున్నామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు.సందర్భంగా వారు మాట్లాడుతూ మాపైన ఎలాంటి ఆరోపణ లేనప్పటికీ ఎటువంటి కారణం చూపకుండా ఒక్కసారిగా తొలగించడం బాధాకరమని ఈ సొసైటీకి మంచి పేరు తేవడానికి మంచి ఉత్తీర్ణత శాతం తీసుకురావడానికి ప్రతి ఒక్కరం మీలో ఒకరిగా పనిచేసినామని ముందు ముందు సొసైటీ తీసుకుబోయే సిఆర్టీ లలోలేదా అవుట్‌సోర్సింగ్‌లో మాకు మాత్రమే కొనసాగించే విధంగా సంబంధిత కార్యదర్శికి తెలపాలని పేర్కొన్నారు.

## అల్ఫోర్స్‌లో న్యూట్రిషన్ వారోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రతి సంవత్సరము జరుపుకొనే జాతీయ న్యూట్రిషన్ వారోత్సవవ వేడుకలను న్యూట్రీ నెక్సా-2024ను కళాశాల చైర్మన్ వి.రవీందర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ వేడుకలకు కరీంనగర్‌కి చెందిన ప్రతిమ మెడికల్ కళాశాల ఫార్మకాలజీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్, హెచ్ఓడి డాక్టర్ జ్యోతిర్మయి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.శ్రీధర్ ముఖ్యఅతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జ్యోతిర్మయి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ బ్యాలెన్స్ డైట్ ఆవశ్యకతని వివరిస్తూ మహిళలలో రక్తహీనతని ఎలా అధిగమించాలో ఉద్బోధించారు. డాక్టర్ జి.శ్రీధర్ మాట్లాడుతూ.. జాతీయ పోషకాహార వారం ప్రాముఖ్యత, మన దైనందిన కార్యక్రమాలలో పోషకాహార వినియోగం ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. కళాశాల చైర్మన్ వి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల పాత్ర విషయ సేకరణతో పాటు నైపుణ్యాలని ఎలా పెంపొందించుకోవాలో అలాగే ఇలాంటి కార్యక్రమాలతో మహిళలు ఆరోగ్య అవసరాల, ప్రయోజనాన్ని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన స్టాళ్లు, ప్రజెంటేషన్‌లు పోషకాహార నమూనాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సప్తగిరికాలనీ అంగన్‌వాడీలో పోషణ పక్షం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని సప్తగిరికాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి మాట్లాడుతూ.. బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు ఇవ్వాల్సిన అదనపు ఆహారం గురించి తల్లులకు తెలియజేశారు. ఎప్పటికప్పుడు పిల్లల బరువు, ఎత్తు తూచి తల్లిదండ్రులకు తెలియజేయాలని అంగన్‌వాడీ టీచర్లను ఆదేశించారు. పీహెచ్‌సీ వైద్యురాలు అఖిల మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిర్ణీత సమయం ప్రకారం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని గర్భిణీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లావణ్య, హెల్త్ సూపర్వైజర్ సాగర్, ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వప్న, అంగన్వాడీ టీచర్ హరిప్రియ పాల్గొన్నారు.

## పాడైన పెద్ద చెరువు మత్తడి మరమ్మత్తులకు సత్వర చర్యలు చేపట్టిన ఎంపిడివో బాబు

కమలాపూర్, ప్రభాత వార్త:

గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కమలాపూర్ లోని పెద్ద చెరువు మత్తడి దెబ్బతిన్నది. మరింత నష్టం జరగకుండా పరిసర ప్రాంతాలకు భద్రత కల్పించేందుకు ఎంపిడివో గుండె బాబు మత్తడి మరమ్మత్తుల పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టారు. ఇరిగేషన్ ఏఈ అనిల్ రెడ్డి, జెసిబి యంత్రాల సాయంతో మరమ్మత్తు పనులు వేగంగా చేపట్టారు. మత్తడికి మరమ్మత్తులు చేయకుంటే చెరువు నుంచి నీరు పొంగి దిగువన ఉన్న పొలాల్లోని పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ప్రాథమిక ఆందోళన వ్యక్తం చేశారు. ఇది రైతులకు గణనీయమైన నష్టాలకు దారి తీస్తుందన్నారు. స్థానిక వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం చూపుతుందన్నారు. వర్ష ప్రభావం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువులో చేపల వేటకు పాల్పడవద్దని ఎంపిడివో బాబు సూచించారు. అదనంగా ఈ సమయంలో



మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షితంగా ఉండాలని, అవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపివో రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రణవ్

కమలాపూర్, ప్రభాత వార్త:



బుధవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కమలాపూర్ మండలం కు చెందిన లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి చెక్కులను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పంపిణీ చేశారు. కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మౌటం రమేష్ బాబు, వెలిశెట్టి చంద్రయ్య, వంగపల్లి సారయ్య ( మాజీ సర్పంచ్) లబ్ధిదారులకు చెక్కులను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఓబిసి కో ఆర్డినేటర్ తౌటం రవిందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు కొండా తిరుపతి గౌడ్, విజ్జిగిరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట సాంఘిక సంక్షేమ గురుకుల సిబ్బంది ధర్నా

### విధుల్లో కొనసాగించాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలో గత కొన్ని సంవత్సరాలుగా పార్ట్ టైం, ఔట్ సోర్సింగ్ సిబ్బందిగా సేవలందిస్తున్న వారిని ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా విధుల నుంచి తప్పించడం పట్ల బుధవారం జిల్లా కేంద్రంలో ఆందోళనలు చేపట్టారు. పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది తొలగింపు నిర్ణయాన్ని విరమించుకొని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు వినతి పత్రం అందజేశారు. అధికారుల మనసు మార్చి తాము విధుల్లో కొనసాగేలా చేయాలని, పార్ట్ టైం, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పెద్దపల్లి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కొన్ని సంవత్సరాలుగా రెగ్యులర్ ఉద్యోగుల వలె విద్యార్థులకు సేవలందిస్తూ కష్టపడుతున్నామని, విద్యా సంవత్సరం మధ్యలో తమని విధుల నుంచి



తీసివేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయంతో తమ జీవితాలు రోడ్డు పాలయ్యాయని, మానవతా దృక్పథంతో వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అరవింద్, సురేష్, రమేష్, శ్రీనివాస్, రవీందర్, ఆనంద్, లింగయ్య, రామకృష్ణా రెడ్డి, ఎ.శ్రీనివాస్, రాజమౌళి, సంతోష్, ధర్మాచారి, ఎం.శ్రీనివాస్, దేవదాస్ రాజేష్, అనిల్, లింగయ్య, మల్లేష్ తదితరులున్నారు.

## సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. వేములవాడ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు జానపాల వెంకటయ్య పదవి విరమణ పొందడంతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి వెంకటయ్య కృషి చేశారని కొనియాడారు. అనంతరం వెంకటయ్య మాట్లాడుతూ... ఉద్యోగ విరమణ వ్యక్తికే కానీ ఉపాధ్యాయ వృత్తికి కాదని అన్నారు. విద్యార్థుల సిలబస్ పూర్తయ్యే వరకు విద్యార్థులకు తన సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నిలిచిన వర్షపు వరద నీటిని తొలగించిన ఎంపిడీఓ

చిగురుమామిడి, ప్రభాతవార్త

గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. చెరువులు, కుంటలు నిండి పోయాయి. గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం వలన కొంత మంది ఇండ్లలోకి వర్షపు వరద నీరు చేరడంతో ఇబ్బందులు పడ్డారు. ఇక సుందరగిరిలో ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలిచి ఉండటం వలన రాపోకలకు అంతరాయం ఏర్పడింది. చుట్టు పక్కల గ్రామస్తులు సైతం ఎవరి ఇంటికి వారు అడ్డుకట్టలు వేసుకోవడం వలన సమస్య మరింత జఠిలం అవడంతో గ్రామస్తులు, వాహనదారులు పడుతున్న ఇక్కట్లు చూసిన ఎంపిడీఓ ఎండీ ఖాజామొయినుద్దీన్ సమయం కేటాయించి జేసీబీ, గ్రామపంచాయితీ సిబ్బంది సాయంతో నిలిచిన వరద నీటిని, మట్టిని తొలగించి సమస్యకు పరిష్కారం చూపారు. దీంతో అప్పటి వరకు ఉన్న వర్షపు నీరు అంతా ఖాళీ అయ్యేంత వరకు ఫీల్డ్‌లో ఉండి తను స్వయంగా పారతో మట్టిని సైతం తీసిన ఎంపిడీఓను గ్రామస్తులు అభినందించారు. గ్రామంలోని వీధుల్లో నిలిచిన వరద నీరు బయటకు వెళ్ళే విధమైన చర్యలు తీసుకోవాలని, ఇరుగు పొరుగు గొడవలు



పడకుండా చూసుకోవాలని ఎంపిడీఓ కోరారు. ఇక సాయంత్రం సమయంలో గ్రామపంచాయితీ సిబ్బంది గ్రామంలో దోమల నివారణ నిమిత్తం ఫాగింగ్ మిషన్ సాయంతో మలాతిన్ రసాయనం కలిపిన మిశ్రమాన్ని పిచికారి చేయించారు.

## పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

గత నెల 25న కరీంనగర్‌లోని రెవెనూ గార్డెన్‌లో బ్రూస్ లీ మార్షల్ ఆర్ట్స్ కుంగ్ ఫూ అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో పెద్దపల్లి జిల్లాకు చెందిన తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థినీలు, క్రీసెంట్ హైస్కూల్‌కు చెందిన ముగ్గురు బాలురను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచడానికి దోహద పడ్డ మంకీ ఫిస్ట్ కుంగ్ ఫూ అకాడమీ మాస్టర్ జి.సతీష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మీ, ఫిజికల్ డైరెక్టర్ శిరీష, క్రీసెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.మధు, పిఈటి మోహన్ తదితరులున్నారు.

## కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన చిన్నారి

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన ఓ చిన్నారి పాఠశాల నుండి ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో బుధవారం రోజున కుక్కలు మీద పడి కరిచి తీవ్రంగా గాయపరిచిన ఘటనలో చిన్నారిని హుటాహుటిన హుస్నాబాద్‌లో హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స అందించడానికి పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌కు తరలించినప్పటికి ఫలితం లేకపోవడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు చిన్నారి తల్లిదండ్రులు తెలిపారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నదని తెలిసింది. గ్రామంలోని చికెన్, మటన్ షాప్‌ల వద్ద కుక్కలు ఎక్కువగా ఉండి దాడులకు పాల్పడుతున్నట్లు గ్రామస్థులు కంది నాగరాజు, అన్నాండ్ల సత్యనారాయణలు ఆరోపిస్తున్నారు. చిన్నారిని కుక్కలు కరుస్తున్న సమయంలో తాను అటుగా వెళ్తున్నానని, చిన్నారిని కుక్కల బారి నుండి కాపాడే ప్రయత్నం చేశానని కానీ అప్పటికే చిన్నారిపై పడిన కుక్కలు తీవ్రంగా గాయ పరిచినట్లు అన్నాండ్ల సత్య నారాయణ ప్రభాతవార్తకు తెలిపారు. కుక్కల నిర్మూలనకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని నవా బుపేట గ్రామస్థులు కోరుత న్నారు.



# మద్యం శాఖకు మంత్రుండి... విద్యా శాఖకు లేకపోవడం సిగ్గు చేటు

**- తక్షణమే ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి**

**- ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.




తెలంగాణలో విద్యా రంగం స్థితి దయనీయంగా మారిందని, ఎక్సైజ్ శాఖకు మంత్రుండి విద్యా రంగానికి ఇక్కడ మంత్రి లేకపోవడం సిగ్గు చేటని ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు. ఎబివిపి పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్న కనీసం విద్యా రంగానిపై చిత్తశుద్ధి లేదని, తెలంగాణలో మద్యానికి మంత్రున్నాడని, కానీ విద్యా రంగానికి మంత్రిని కేటాయించుకోలేని దుస్థితికి తెలంగాణ ప్రభుత్వం దిగజారిపోయిందని అన్నారు. గత ప్రభుత్వంలో విద్యార్థులు, నిరుద్యోగులు అనేక ఇబ్బందులకు గురైతే ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం విద్యార్థులను పట్టించుకోవడం దేవెదెరుగు కానీ విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు. తక్షణమే ఫీజు రియంబర్స్ మెంట్ 8500 విడుదల చేయాలని, విద్యా రంగంలోని సమస్యలన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు దినేష్, శశాంత్, సాయి చరణ్, శివనాథ్ తదితరులున్నారు.

# శిథిలావస్థలో ఉన్న ఇండ్లను స్వచ్ఛందంగా తొలగించాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, కమిషనర్ ఆకుల వెంకటేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



గత రెండు రోజుల నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పెద్దపల్లి పట్టణంలో శిథిలావస్థలో ఉన్నటువంటి ఇండ్ల పట్ల ఇంటి యాజమానులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కోరారు. మున్సిపల్ కార్యాలయంలోవార్డు ఆఫీసర్లతో బుధవారం సమీక్ష నిర్వహించారు. వార్డు ఆఫీసర్ల సూచనల మేరకు పెద్దపల్లి పట్టణంలోని 28 వార్డులో, 21వ వార్డులో మున్సిపల్ అధికారులు శిథిలావస్థలో ఉన్న మూడు ఇండ్లను గుర్తించి ఎవరికీ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా మున్సిపల్ చట్ట ప్రకారం ఇండ్లను జెసిబి సహయాంతో కూల్చివేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెనేజర్ శివ ప్రసాద్, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీ హరి, వినయ్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ తదితరులున్నారు.

# ప్రజా పాలనలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- రూ.1.73 కోట్లు కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ**

**- 17 నుంచి 2వ విడత ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణా రావు అన్నారు. పెద్ద పల్లి పట్టణం ఆర్యవైశ్య భవనంలో బుధవారం 173 మంది కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారులకు రూ.1,73,45, 097 చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో నియోజక వర్గంలో పలు దఫాలుగా కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ నెల 17న రెండో విడత ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపడుతుందని, గతంలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే పథకాలలో కొన్ని అందకపోవడంతో తిరిగి రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. 17న అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి అధికారులే లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటారని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని మండిపడ్డారు. ప్రజల కోసమే తాము పని చేస్తామని, ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ రాజ్ కుమార్, నాయకులు నూగిల్ల మల్లయ్య, ఎడెల్లి శంకర్, బూతగడ్డ సంపత్, మస్రత్, ఈర్ల స్వరూప, నెత్తెట్ల కుమార్, కొమ్ము శ్రీనివాస్, కౌన్సెలర్లు, కాంగ్రెస్ నాయకులున్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన, అప్రమత్తత అవసరం

**- సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిఐ జె.కృష్ణమూర్తి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

సైబర్ నేరాల పట్ల అవగాహన, అప్రమత్తత అవసరమని రామగుండం పోలీస్ కమిషనరేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిఐ జె.కృష్ణమూర్తి అన్నారు. పెద్దపలిలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులు, సిబ్బందికి సైబర్ నేరాలపై, సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిఐ జె.కృష్ణమూర్తి ఆఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. విద్యార్థులపై జరుగుతున్న సైబర్ నేరాలు, సైబర్ క్రైమ్స్, క్రెడిట్ కార్డ్స్ రిలేటెడ్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్, ఫ్రెడ్స్‌లోన్ యాప్‌ల, ఓటిపి, ఓఎల్ఎక్స్ ఫ్రాండ్స్ గురించి అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ వెబ్ సైట్, సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి వెబ్ సైట్‌లో గానీ, టోల్ ఫ్రీ నెంబర్‌కు గానీ ఫిర్యాదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ అట్టెం శంకర్, ప్రశాంత్, మౌనిక, వెంకటేష్ తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపుర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## కుమ్మరి కుంట గ్రామంలో అకాల వర్షానికి కూలిన ఇల్లు

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామంలో కొత్త శ్రీనివాస్ అనే వ్యక్తి నివాసం ఉంటున్న ఇల్లు గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇల్లు కూలిపోయింది. తన ఇల్లు కూలిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని తనకు ఉండడానికి ఇల్లు కూడా లేకుండా పోయిందని బాధపడుతూ తమని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ఆరోగ్య కారణాలతో కన్నుమూసిన ఎస్ఓటూజిఎంకు ఘన నివాళి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఎస్ఓటూజిఎంగా విధులు నిర్వహిస్తూ గత నెల ఆగస్టు 31వ తేదీన ఆరోగ్య కారణాలతో కన్నుమూసిన నలగంగుల వెంకటేశ్వర్ రావు సంతాప కార్యక్రమాన్ని జిఎం కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నలగంగుల వెంకటేశ్వర్ రావు చిత్ర పటానికి సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళి అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఎస్ఓటూజిఎంగా తక్కువ కాలం పని చేసిన కానీ పనిలో తనదైన ముద్ర వేసిన సమర్థవంతమైన అధికారిగా వెంకటేశ్వర్ రావు పేరు తెచ్చుకున్నారని, ఆయన మరణం తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఏరియా ఇంజనీర్ నరసింహ రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం పర్సనల్ ఎస్.అనిల్ కుమార్, ఏరియా సర్వే అధికారి బూక్య దేశాయ్, ఎస్ఇ పర్చేస్ చంద్రశేఖర్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మొహమ్మద్, డిప్యూటీ మెనేజర్ క్వాలిటీ సుభాష్, డివైపిఎం వంశీధర్, నాయకులు ప్రకాష్, శ్యాంసన్, అన్నా రావు, అధికారులు, ఉద్యోగులున్నారు.

## అంగన్వాడీ పాఠశాలకు జారుడు బల్ల బహుకరణ

ధర్మపురి,ప్రభాతవార్త :



మనుమడి పుట్టినరోజు సందర్భంగా స్థానిక అంగన్వాడీ పాఠశా లకు ధర్మపురి చెందిన పెండ్యాల బాల కృష్ణ రాజేశ్వరి దంపతులు బుధవారం జారుడు బల్లను బహుకరించారు. బాలకృష్ణ రాజేశ్వరి దంపతుల మనుమడు అభయ్ రామ్ పుట్టినరోజు సందర్భంగా ఏదైనా మంచి పనిచేయాలని భావించి స్థానిక హరిజనవాడలో గల అంగన్వాడీ పాఠశాలకు జారుడుబల్లను బహుకరించారు. అంగన్వాడీ టీచర్ మాదవి లత,సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత ఎమ్మెల్యేలను అవమానిస్తున్న పోలీస్ బాస్‌లు

### కరీంనగర్ సీపీపై సీఎంకు, భువనగిరి ఘటనపై స్పీకర్‌కు ఫిర్యాదు

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్, ప్రభాతవార్త :** ఉమ్మడి నల్లగొండ జిల్లా భువనగిరిలో దళిత ఎమ్మెల్యే వేముల వీరేశం(నకిరేకల్)కు పోలీసుల వల్ల జరిగిని ఘోర అవమావనంపై స్పీకర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు దళిత సామాజిక వర్గానికి చెందిన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆహ్వానం మేరకు భువనగిరికి విచ్చేసిన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఆహ్వానం పలికేందుకు హెలికాప్టర్ వద్దకు వెళ్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశంను అడ్డుకోవడమే కాకుండా ఛాతీపై చేయివేసి తోసేసి ఘోరంగా అవమానించారని ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆరోపించారు. ఇది ప్రభుత్వ పరంగా జరిగిన తప్పిదం ఎంతమాత్రం కాదని, ఎస్సీల పట్ల పోలీస్ అధికారులకు ఉన్న చిన్నచూపు, చులకనభావం, ధురహంకారమే కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. దురహంకార పోకడలు గల పోలీసు అధికారులు రాష్ట్రంలో అక్కడక్కడ ఉన్నారని, అలాగే కరీంనగర్ పోలీస్ బాస్ కూడా ఇదే తరహా పోకడలను అనుసరిస్తున్నారని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. మానకొండూర్ సీఐ పోస్టు ఖాళీగా ఉండటంతో అక్కడ సీఐని ముఖ్యమంత్రి సహకారంతో తన



నియోజకవర్గంలో నియమిస్తే దాన్ని సీపీ రద్దు పర్చారని, త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించకుండా సీఐకి పోస్టింగ్ ఇవ్వడం కుదరదని మెలిక పెట్టగా, సీపీ సూచన మేరకు బోర్డ్ మీటింగ్ నిర్వహించి అనంతరం మానకొండూర్ సీఐ పోస్టింగ్ ఇచ్చారని తెలిపారు. జిల్లా పోలీసు బాసుగా నేను వద్దనుకున్న ఎలా పోస్టింగ్ తెచ్చుకున్నావంటూ మానకొండూర్ సీఐని బెదిరింపులకు జిల్లా పోలీస్ బాస్ గురి చేస్తున్నారని ఆరోపించారు. ధలిత ఎమ్మెల్యే దళిత అధికారికి సీఐ గా పోస్టింగ్ వేయిస్తారా? అనే జిల్లా పోలీస్ బాస్ చిన్నచూపు, దురహంకారంతోనే సీపీ ప్రభాకర్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఫిర్యాదు చేయనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ తెలిపారు.

## మూడవ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తెలంగాణ 3వ విడత సామాజిక ప్రజావేదిక కార్యక్రమాన్ని బీర్‌పూర్ మండల ప్రజా పరిషత్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ఉపాది హామీ పనుల నిధులు చేపట్టిన పనులు, జరిగిన పనులు వనమహోత్సవం హరితవనంకు సంబంధించిన రికార్డులను ఆడిట్ చేసి కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లుతో కలిసి తనిఖీ చేశారు. ఆడిట్‌లో రికార్డ్స్ సరిగా లేని వారికి తప్పుడు రిపోర్ట్స్ ఉన్నట్లు తేలిన ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు టిఏసిఓ ఈసి ఎపివోలకు కలిసి మొత్తంగా 85,781 ఫైన్ వేసినారు. ఈ సందర్భంగా అడిషనల్ డిఆర్‌డివో మాట్లాడుతూ ఉపాది హామీ పనులు సక్రమంగా చేపించాలని జాబ్‌కార్డు అప్లికేషన్ చేసుకున్న వారికి పని కల్పించాలని రికార్డ్స్ ఫైల్స్ మెయింటెన్ చేయాలని, గ్రామ తీర్మానాలు కచ్చితంగా ఆడిట్



సమయంలో చూపించాలని గ్రామానికి సంబంధించిన ప్రతి విషయాన్ని ఎంపిడివోతో డిస్కస్ చేయాలని ఏదైనా ఇబ్బందులు ఉన్న తెలియపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డివో మదనమోహన్, డివివో చిన్నయ్య, అడిషనల్ డివివో దేవేందర్, అంబర్స్‌మెన్ కృష్ణారెడ్డి, క్యూసి ప్రసాద్, ఎంపిడివో లచ్చాలు, ఎస్ఆర్పి పాండురంగ, ఎపివోలు స్వప్న, కొమురయ్య, సృజన్, టిఏ శ్రీనివాస్, సిఓఎఎ శ్రీపాల్, మండల కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆడిట్ అసిస్టెంట్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎకరాకు రూ.30 వేయిల ఆర్థిక సహాయం అందించాలి

### భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటి నరేష్



**పెగడపల్లి- ప్రభాతవార్త :** ఆకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటి నరేష్ అన్నారు. పెగడపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను గుర్తించి ఎకరాకు రూ.30 వేయిలు ఆర్థి సహాయం రైతులకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## జిల్లా స్థాయి ఉత్తమ టీచర్ అవార్డులకు మోడల్ స్కూలు ఉపాధ్యాయులు





*పెగడపల్లి- ప్రభాతవార్త :*

జిల్లా స్థాయి ఉత్తమ టీచర్ అవార్డులకు మోడల్ స్కూలు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులలో పెగడపల్లి మోడల్ స్కూలుకు చెందిన ఎస్. శ్రీనివాస్, ఎ. మనోజ్‌కుమార్, షేక్ అసీఫ్‌అలీలు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు .ఉత్తమ ఉపాధ్యయలుగా ఎంపికైన అధ్యాపకులను ప్రిన్సిపాల్ సుంకరి రవి, ఉపాధ్యాయులు అభినంధించారు.

## చేపలు పట్టాడానికి వెళ్లిన జాలరి ఆదృశ్యం



**పెగడపల్లి- ప్రభాతవార్త :** మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన జాలరి గన్నెబోయిన బాబు చేపలు పట్టడానికి వెళ్లి ఆదృశ్యమైనట్లు ఎస్ఐ రవి కిరణ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం మద్దులపల్లి గ్రామ చెరువు మత్తడి వద్దకు చేపలు పట్టడానికి వెళ్లిన బాబు తిరిగి ఇంటికి రాకపోవటంతో బాబు భార్య శంకరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసూ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**చందుర్తి, ప్రభాతవార్త.** చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల ఆవరణంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి వసతులను పరిశీలించారు. చిన్నారు లకు నాణ్యమైన పోషకాహారం అందించాలని ఆదేశించారు. ఈ సంద ర్భంగా గ్రామంలోని పలు సమస్యలను గ్రామస్తులు విప్, కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రభుత్వ విప్, కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## ఆర్ అండ్ బి అధికారులు ఎక్కడ...?

*మానకొండూర్, ప్రభాతవార్త :*



మండలంలో కురిసిన భారీ వర్షాలకు ప్రధాన రహదారులు పలుచోట్ల పూర్తిగా ధ్వంసమై, రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసెందే. మండల పరిధిలోని వెల్ది గ్రామంలో భారీ వర్షాలకు లింగాపూర్ నుండి వెల్దికి వచ్చే రహదారిపై కల్వర్ట్ పూర్తిగా కుంగి పోవడంతో ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేశారు. దీంతో రాకపోకలకు గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే గ్రామ సరిహద్దులో గల మరో కల్వర్ట్‌పై వరద నీరు ప్రవహించడంతో రోడ్డాం పూర్తిగా ధ్వంసం అవడంతో రాకపోకలకు గ్రామస్థులు ఇబ్బంది పడ్డారు. గ్రామ ప్రజలు ఇంత ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని, మండలంలో ఆర్ అండ్ బిశాఖ అధికారులు ఉన్నారా..? ఉంటే ప్రజా సమస్యలపై స్పందించక పోవడ మేంటని పలువురు ఆరోపిస్తున్నారు. వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టులను పరిశీలనకు మండల ఆర్ అండ్ డి అధికారి రాకుండా సిబ్బందిని పంపించడంపై విధుల పట్ల ఇంత నిర్లక్ష్యం ఏంటని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఆర్ అండ్ డి అధికారికి గ్రామస్థులు పలుమార్లు ఫోన్ చేసిన స్పందించడం లేదని తెలిపారు. జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రజా సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వరదతో దెబ్బతిన్న రోడ్లు కల్వర్టులను మర్మత్తులు చేపడుతాం

### ప్రభుత్వవిప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి- ప్రభాతవార్త : గత కొన్ని రోజులుగా కురుస్తున్న ఆకాల వర్షాల



వలన వచ్చిన వదదతో దెబ్బతిన్న రోడ్లను, కల్వర్టులను త్వరితగతిన మర్మత్తులు చేపడుతామని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండలంలోని ఆడపపల్లి నుండి రంగధామునిపల్లికి వెళ్లే దారిలో దెబ్బతిన్న కల్వర్టును, లింగాపూర్ చెరువును చెరువును అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ వరద వలన దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులను పరిశీలించి వాటి మర్మత్తుల కోసం కావలసిన నిధుల కోసం ప్రతిపదనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని అధికారులను అదేశించారు. కలుషిత నీరు వలను అంటు వ్యాధులు రాకుండా ప్రజలకు అధికారులు అవగహన కల్పించాలన్నారు. మద్దులపల్లి గ్రామానికి చెందిన బ్రిడ్జి నిర్మాణాం త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బుర్ర రాములుగౌడ్, ఓరుగల శ్రీనివాస్, పూసాల తిరుపతి, చాట్ల విజయభాస్కర్, పురుషోత్తం అనీల్ గౌడ్, సురకంటి సత్తిరెడ్డి, దీకొండ మహేంధర్, పన్నాటి నవీన్, శేఖర్, బొడ్డు రమేష్, ఆడప తిరుపతి, చిన్న నారయణ, కోస్న తిరుపతి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# నిరుపేదలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- మర్రిగడ్డలో బాధితులకు తక్షణ సహాయం**

చందుర్తి, ప్రభాతవార్త.



నిరుపేదలకు అండగా తెలంగాణ ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. భారీ వర్షాలకు చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన నేరెళ్ల సరోజ, మల్యాల రాజేశంల గృహాలు మూడు రోజులక్రితం కూలిపోయాయి. బాధిత కుటుంబాలను ఈ నెల 2న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. మండల పర్యటనలో భాగంగా బుధవారం తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి 50 వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులను ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని, త్వరలో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మండల వ్యాప్తంగా బాధితుల వివరాల నివేదికలు ఉన్నతాధికారులకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం నిస్సహాయులను ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రతినిధులను, అధికారులను అప్రమత్తం చేసి బాధితులను ఆదుకునేందుకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు దూది శ్రీనివాస్ రెడ్డి, నేతికుంట జలపతి, గొట్టె ప్రభాకర్, మ్యాకల గణేష్, బొజ్జ మల్లేశం, ఆదిత్య రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, సంతపురి బాలకృష్ణ రెడ్డి, ఇందూరి మధు, లడ్డూ, రెవెన్యూ అధికారులు తదితరులున్నారు.

# మడిపల్లి చెరువు గండి పూడ్చాలని తహాశీల్దార్‌కి వినతి పత్రం

**- కబ్జాకు గురైనా భూమిని వెనక్కి తీసుకోవాలి**
**- కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్**

జమ్మికుంట, ప్రభాత వార్త:

రైతుల సంక్షేమం కోసం మడిపల్లి పెద్ద చెరువు గండిని పూడ్చాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ బుధవారం జమ్మికుంట తహాశీల్దార్ రమేష్ బాబు కి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా నూతనంగా చెరువుకు పెట్టినటువంటి గండిని పూడ్చాలని అమాయక రైతుల నుండి కబ్జాకు గురి అయిన చెరువు భూమిని స్వాధీనం చేసుకోవాలని, అవసరమైతే హైడ్రా చట్టాన్ని ఉపయోగించుకోవాలని, తక్షణమే చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఒకవేళ తక్షణ చర్యలు తీసుకోనట్లయితే సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్తామని పేర్కొన్నారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ పెద్ద చెరువు మడిపల్లి అంకుశపూర్ ప్రధాన రహదారిని ఆనుకోని ఉన్న చెరువు దొరల హయంలో అమాయక రైతులకు అమ్మి వాటిని పట్టా భూములుగా మార్చడం జరిగిందని, చెరువును కొన్నటువంటి అమాయక రైతులు మావి పట్టా భూములని మేము వ్యవసాయం చేసుకుంటామని అధికారులను తప్పుదోవ పట్టిస్తూ చెరువు నిర్మాణం జరిగినప్పుడు ఉన్నటువంటి తూము ఉండగా గత ప్రభుత్వ పెద్దల సహకారంతో ప్రత్యేకంగా అంకుషాపూర్ రోడ్డున చెరువుకు పెద్ద గండి పెట్టి చెరువులో చుక్క నీరు కూడా ఉండకుండా చేస్తున్నటువంటి



దుస్థితి మడిపల్లి చెరువుకు ఏర్పడిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విపరీతంగా వర్షాలు కురుస్తున్నప్పటికి చెరువులు, కుం టలు నిండి జలకలాడుతూ ఉంటే మడిపల్లి చెరువు మాత్రం విలవిల వాడిపో తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనం తటికి కారణం ప్రత్యేకంగా చెరువుకు గండిపెట్టి వద్ద నీరు వద్దట్లే పోయేటట్లుగా అధికారులతో కుమ్మక్కై చేసినటువంటి దుస్థితి అని అన్నారు. తహాశీల్దార్ వెంటనే స్పందించి చెరువును సర్వే చేయించి ఊరికి, కన్నతల్లి లాంటి చెరువును పరిరక్షించి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని ఆయన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

# ఎస్‌సి గురుకులంలో చదివే విద్యార్థులను అజ్ఞానంలో నెట్టుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

జమ్మికుంట, ప్రభాత వార్త:




గత ఐదు నుండి పది సంవత్సరాలుగా తెలంగాణ ఎస్‌సి గురుకులంలో పనిచేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర ఉపాధ్యాయులను తొలగించినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల సెక్రటరీ డాక్టర్ వి.ఎస్ అలుగు వర్షిణి తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటి (టిజిపిఏ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ.... ఇన్ని రోజులు జీతాలు ఇవ్వకుండా వాడుకోని వదిలేయడం సమంజసం కాదని, ఇంతకాలం పనిచేసిన అపారమైన అనుభవం ఉన్న వారిని మళ్ళీ కౌన్సిలింగ్ ఆధారంగా నోటిఫికేషన్ జారీ చేసి తీసుకోవడం ఏంటి అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నిజనిర్ధారణ కమిటి కన్వీనర్ దారా మధు, తదితర రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలో ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొంది సిఎం ఆర్థిక సహాయం కోసం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో చెక్కులు మంజూరు మంజురయ్యాయి. బుధవారం మండలంలోని ఘన్ముకుల గ్రామానికి చెందిన ఆశ్రీన్ కు (45000), బొంతుపల్లి గ్రామానికి చెందిన అడ్లూరి అశోక్ కు (60000), హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మారం సరోజన లకు (42500) తమ కార్యాలయంలో ప్రణవ్ బాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు సాహెబ్ హుస్సేన్, నాయకులు చదువు జయపాల్ రెడ్డి, కట్కూరి ఉపేందర్ రెడ్డి, గుంపుల గట్టయ్య, సలీం, మోహన్ రెడ్డి, నసీరుద్దీన్, సంపత్, పైడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ వార్త

# ప్రజా సేవా కోసం మా కుటుంబం ముందుంటుంది

**- ప్యాక్స్ చైర్మన్, కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

ప్రజా సేవా కోసం మా కుటుంబం ముందుంటుందని ప్యాక్స్ చైర్మన్, కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ విలీన గ్రామం శాత్రాజుపల్లి వార్డులో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏనుగు తిరుపతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కావడం సంతోషకరమని రెడ్డి సంఘం సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా ప్రజా సేవలో తమ కుటుంబం ముందుంటుందని, ప్రజా సేవే లక్ష్యం పనిచేస్తామని అన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా తమ కుటుంబానికి రైతులతో, ప్రజలతో విడదీయని సంబంధాలు ఉన్నాయని అన్నారు. సన్మానించిన రెడ్డి సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సుభాష్ యూత్ సభ్యులు ఏనుగు తిరుపతి రెడ్డి ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# రాజకీయ పార్టీల నాయకులతో తహాశీల్దార్ సమావేశం

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలం లోని తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ భక్తుల భాస్కర్ బుధవారం రాజకీయ పార్టీ నాయకులతో ఓటర్ జాబితా పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ..... గ్రామాలలో బిఎల్ఓ ల పనితీరుపై పార్టీ నాయకులతో చర్చించారు. ఏదైనా ఓటర్ జాబితాలో తప్పులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, 18 సంవత్సరాల నుండి నా ప్రతి పౌరునికి గ్రామాల్లో ఓటు హక్కును కల్పించాలన్నారు. కుటుంబ సభ్యులు మొత్తం ఓటర్ల జాబితా వరుస సంఖ్యలో ఉండాలని రాజకీయ పార్టీ నాయకులు తహాశీల్దార్ కు విన్నవించారు. ఓటర్ల జాబితాలో మరణించిన వారి పేర్లను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీ నాయకులు బిజెపి పార్టీ అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు బొజ్జ చంద్రమౌళి, టిడిపి మండల అధ్యక్షులు ఎండి. ఆరీఫ్, టిఆర్ఎస్ నాయకుడు గుర్రం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో వడ్లకొండ సంతోష్, సగ్గు లక్ష్మీలు మరణించారు. వారి కుటుంబ సభ్యులను బుధవారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహార్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట కౌన్సిలర్ నరాల శేఖర్, వంగల శ్రీనివాస్, మంత్రి నాగభూషణం, నాయిని రవీందర్, విజయ్ యాదవ్, శ్రీధర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# మహిళలు ఆర్థికంగా మరింత ఎదగాలి

**- ఇందిరా మహిళా శక్తి యూనిట్ల ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్**

చందుర్తి, ప్రభాతవార్త.



గ్రామీణ మహిళలు మరింత ఆర్థికంగా ఎదగాలని, వారికికావాల్సిన ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం చందుర్తి మండలంలోని జోగాపూర్, మర్రిగడ్డ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నెలకొల్పిన ఇందిరా మహిళా శక్తి యూనిట్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతను పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో 9985 మహిళా సంఘాలకు, రూ.600 కోట్లతో 125 రకాల సూక్ష్మ రుణాలను బ్యాంకుల అనుసంధానంతో అందిస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్థిక చేయూత, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహిళా క్యాంటీన్లు, పాడి, కోళ్ల పరిశ్రమలు, మీసేవ కేంద్రాలు వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగిన వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలను లక్షాధికారులను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ శేషాద్రి, అడిషనల్ డిఆర్‌డిఓ శ్రీనివాస్, డిపిఎంలు సుధారాణి, పద్మయ్య, ఎపిఎం రజిత, సిసిలు వనజ, శ్రీనివాస్, రామచంద్రం, శ్రీకాంత్, శశి కుమార్, నాయకులు నేతికుంట జలపతి, దూది శ్రీనివాస్ రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, సంతపూరి బాలకృష్ణా రెడ్డి, మ్యాకల గణేష్, నాగం రాజమల్లయ్య, వివో ఓబిలు, మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులున్నారు.

# మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తహశీల్దార్ బి. యాకన్న**

ఓదెల, ప్రభాత వార్త:



అతి భారీ వర్షాలు పడుతున్న కారణంగా ఏ క్షణంలోనైనా లోయర్ మానేరు డ్యాం గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలే అవకాశం ఉందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఓదెల మండలంలోని గ్రామాలు గుండ్లపల్లి, కనగర్తి, మడక, పోత్కపల్లి, రూప్ నారాయణ పేట, శానగొండ, ఇందుర్తి, గుంపుల గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ బి. యాకన్న తెలిపారు. లోకర్ మానేరు డ్యాం ఎగువ పరివాహక ప్రాంతాలలో, ఉత్తర తెలంగాణలో అతిభారీ వర్ష సూచన కారణంగా ఏ క్షణంలోనైనా ప్రాజెక్టు వరద గేట్లు ఎత్తి, నీటిని దిగువకు వదిలే అవకాశం ఉన్నదని, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవల్సిందిగా గ్రామాలలో దండోరా వేయించాల్సిందిగా, అదే విధంగా నదీ పరివాహక ప్రాంతం లోకి పశువులు, గొర్రెలు మొదలగునవి వెళ్ళకుండా అలాగే చేపలు పట్టేవారు. గొర్రె కాపరులు, రైతులు వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండవలెనని కోరుతూ లోయర్ మానేరు జలాశ యం దిగువ పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలను అప్రమత్తంగా ఉండవల సిందిగా, పోలీసులను కూడా కోరినట్లు తెలిపారు. వివిధ గ్రామ పంచాయతీ కార్యద ర్శులకు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులకు, నాయకులకు తెలిపారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన పెసరి పావని శివ దంపతుల కుమార్తెల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం బుధవారం చేపట్టగా, మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొని, ఈ ఇద్దరు చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపిపి జక్కుల ముత్తయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు పప్పు స్వరూప చంద్రమౌళి, అలువోజు రవీందర చారి తదితరులున్నారు.

# తిమ్మాపూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన టి.వివేక్

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు తిమ్మాపూర్ ఎస్సైగా టి.వివేక్ బుధవారం బాద్యతలు స్వీకరించారు. 2014 బ్యాచ్‌కు చెందిన వివేక్ హన్మకొండ జిల్లా వంగర, కరీంనగర్ జిల్లా వన్ టౌన్, గంగాధర, రామడుగు, సిద్దిపేట జిల్లా అక్క నపేటలో విధులు నిర్వహించారు. ప్రస్తుతం జమ్మికుంట నుండి బదిలిపై తిమ్మాపూర్ ఎస్సైగా బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతుగా కృషి చేస్తానన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త.



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వ విప్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం భోజన శాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నం రాంరెడ్డికి ఉత్తమ టీచర్ అవార్డు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల హెచ్‌ఎం ఎన్నం రాంరెడ్డికి జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాద్యాయ అవార్డుకు ఎంపిక య్యారు. పోరండ్ల ప్రాథమిక పాఠశాలలో ప్రదానోపాద్యాయులుగా పనిచేస్తున్న రాంరెడ్డికి ప్రతి ఏటా ఉపాద్యాయ దినోత్సవం సందర్బంగా ఇచ్చే ఉత్తమ టీచర్ అవార్డు నేడు అందుకోనున్నారు. నిత్యం ఉపాద్యాయుల సమస్యలపట్ల పోరాడుతూ ఆదర్శంగా నిలుస్తూ జిల్లా ఉత్తమ ఉపాద్యాయ అవార్డు అందుకుం టున్న రాంరెడ్డిని పలువురు అభినందించారు.

మంథని వార్త



# అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు

మంథని - ప్రభాతవార్త



అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు తక్కువ బరువు ఉన్న వారు ఎత్తుకు దగ్గ బరువు ఉండేవిదంగా బుధవారం మెడికల్ అధికారి సృజన్ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. చిన్నారుల్లో ఆకలి నిర్ధారణ పరీక్షతో పాటు ఆరోగ్య పరీక్ష చేసి వారిని ఎస్ఎస్ఎఫ్‌పి కార్యక్రమంలో నమోదు చేయటం జరుగుతుంది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅథితిగా హజరైన సూపర్‌వైజర్ స్వప్న మాట్లాడుతూ ఎస్ఎస ఎఫ్‌పి కార్యక్రమంలో నమోదు చేసిన వారికి తగిన పోషకాహార చికిత్స ప్రతిఅంగన్‌వాడీ కేంద్రంలో జరిగేలా మహిళాశిశు సంక్షేమశాఖ డైరక్టర ఆదేశం మేరకు మంథని పట్టణంలోని 1,3,4,5,7,11,12వ సెంటర్లలో ఈ కార్యక్రమం నిర్వహించటం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ సంపూర్ణ, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన గందే రాజేశ్వరీ కుటుంబ సభ్యులను బుధవారం మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపిపి జక్కుల ముత్తయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి తదితరులున్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన మర్రి బుచ్చవ్వ, సుధమల్ల రాజనర్సు ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించి, సంతాపం తెలిపారు. ఆది శ్రీనివాస్ వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, గొట్టె ప్రభాకర్, స్థానిక నాయకులు చంటి ప్రసాద్, ఈసరి శ్రీనివాస్, బాబు తదితరులున్నారు.

## చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడిగా రాపోలు వెంకటేశం

**చండూరు,4సెప్టెంబర్,ప్రభాతవార్త:**



చండూరు చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడిగా రాపోలు వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పద్మశాలి సంఘం నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవాధ్యక్షులుగా తిరందాస్ శ్రీను, ఉపాధ్యక్షుడిగా జూలూరు వెంకటేశం,ప్రధాన కార్యదర్శిగా దుస్స గణేష్,కోశాధికారిగా వర్కాల విజయ్‌ను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. కార్యవర్గాన్ని కార్మిక సంఘం నాయకులు త్వరలో నియమించి ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు.ఈ సందర్భంగా చండూరు చేనేత కార్మిక అధ్యక్షుడు రాపోలు వెంకటేశం మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పద్మశాలి పెద్దలకు కార్మికులకు ,అనుబంధ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తూ, వారి సంక్షేమానికి నిరంతరం పని చేస్తానని అన్నారు. అధ్యక్షుడిగా నియామకమైన వెంకటేశంకు ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడానికి క్విజ్ పోటీలు

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



దేశ ఆర్థిక వ్యవస్థను అనునిత్యం సమీక్షిస్తూ దేశ సంపత్తిని పెంపొందించేందుకు నిరంతరం శ్రమిస్తున్న భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యార్థుల ద్వారా ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లోకి తీసుకువెళ్ళే ఉద్దేశ్యంతోనే స్నాతక విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు ఏజిఎం ఎస్.గోమతి అన్నారు.బుధవారం మమాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు స్థాపించి 90 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిగ్రీ అభ్యసిస్తున్న విద్యార్థులకు నిరవ్హఇంచే క్విజ్ పోటీలకు సంబంధించిన పోస్టర్లను విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఓఎస్‌డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డిలతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు.నాలుగు దశలలో నిర్వహించే ఈ పోటీలలో జాతీయ స్థాయిలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి 10 లక్షలు, రెండవ బహుమతి 8 లక్షలు, మూడవ బహుమతి 6 లక్షల నగదు బహుమతిని అందిస్తారని ఆమె తెలిపారు.రెండు మూడు, నాలుగు దశల్లో ఎంపికైన జట్లకు రవాణా మరియు వసతి సదుపాయాలు కూడా తామె కల్పిస్తామని అన్నారు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 90 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంస్థ ఉద్దేశాలు, ఖ్యాతి మరియు ఆర్థిక అక్షరాస్యత ప్రజల్లోకి తీసుకువెళ్ళడానికే ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.మున్ముందు గ్రామ , పాఠశాల, కళాశాల స్థాయిలో కూడా కార్యక్రమాలను నిర్వహించడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో యుసి సిబిఎం ప్రిన్సిపాల్ డా॥మారం వెంకట్ రమణారెడ్డి, డా॥కే.ప్రేమ్ సాగర్, పిఆర్‌ఓ లక్ష్మల్ల మధు, ఆర్బిఐ డిస్ట్రిక్ట్ మేనేజర్ టి.శ్రామిక్, అన్నెపర్తి ఎస్బిఐ బ్రాంచి మేనేజర్ రమ్య తదితరులు పాల్గొన్నారు.

## రాంమల్లేష్‌కు ఘన నివాళులు అర్పించిన నాయకులు

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన ప్రజల ప్రియతమ నాయకుడు మాజి ఉప సర్పంచ్ దుబ్బాక రాంమల్లేష్ అకాల మరణం బాధాకరమని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.బుధవారం రాంమల్లేష్ దశదిన కర్మకు హాజరయి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**నకిరేకల్ 04 ప్రభాతవార్త**

రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం నకిరేకల్ టౌన్ సిఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో నకిరేకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో మరియు మున్సిపాలిటీలో సిఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో గణేష్ మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టౌన్ సిఐ రాజశేఖర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు గాను అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పట్టణంలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం ముందస్తు పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. మండప నిర్వాహకులు విగ్రహా నిర్వహణకు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలని కోరారు.

### గణేష్ మండప నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలు :

మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరగకుండా మంచి నాణ్యమైన గల వైరు ఉపయోగించాలి. గణేష్ మండపాల



నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు. ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. అధిక శబ్ద కాలుష్యం చేసే స్పీకర్లను ఏర్పాటు చేయరాదు. మండపాల వద్ద రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడడం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడడంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారు.

మండపాల్లో ఏదైనా అనుమాన స్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సామాజిక మాధ్య మాలలో వచ్చే ఏలాంటి రూమర్స్, వదంతులను నమ్మ కూడదని ఎవరికైన ఏలాంటి ఒదేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100కి సమాచారం అందించాలి. మున్సిపల్ చైర్మెన్ కమిషనర్ బాలయ్య మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలకు మున్సిపాలిటీ తరఫున అన్ని వసతులు కల్పిస్తూ నవరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుటకు పలు రకాల సూచనలు చెప్పారు. ఈ కార్యమ్రంలో శాలిగౌరారం రూరల్ సిఐ కొండల్‌రెడ్డి, ఎస్ఐ గోపికృష్ణ, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య, మురారిశెట్టి కృష్ణమూర్తి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా డీలర్లు సహకరించాలి

- పేదలకు అందించే రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు సమయపాలన పాటించాలి
- దుకాణాలలో స్టాక్ నిల్వలు, పంపిణీ వివరాలతో బోర్డులు నిర్వహించాలి
- లబ్దిదారుల్ని ప్రలోభ పెట్టి వారికిచ్చే బియ్యాన్ని కొనుగోలు చేస్తే కఠిన చర్యలు
- పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు

**దేవరకొండ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**



పేదల బియ్యం పక్కదారి పట్టకుండా రేషన్ డీలర్లు ప్రభుత్వానికి సహకరించాలని, అలాగే ప్రభుత్వ చౌక ధరల దుకాణాల ద్వారా అర్హులైన పేదలకు అందించే రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు సమయపాలన పాటించాలని పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం పట్టణంలో సాయి శివ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి రేషన్ డీలర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుపేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అర్హులకు రేషన్ బియ్యం అందిస్తుందని లబ్దిదారుల్ని ప్రలోభ పెట్టి వారికిచ్చే బియ్యాన్ని ఎవరైనా విక్రయించినా, కొనుగోలు పేదల బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకోవడం సరైనది కాదన్నారు. బియ్యం పంపిణీలో డీలర్లు సమయపాలన పాటించాలని సూచించారు. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేయాలని తెలిపారు. దుకాణంలో రేషన్ సరుకులు తప్ప ఇతర సరుకులు ఉండకూడదని బియ్యం పంపిణీ సమయంలో సమాచారం ఇవ్వకుండా ఉండకుండా దుకాణానికి తాళ్లం వేస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. లబ్దిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా బియ్యం పంపిణీ ప్రక్రియ చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల సమావేశంలో డీలర్లు పాల్గొనవద్దని పేర్కొన్నారు. సమావేశంలో ఆర్డీవో శ్రీరాములు, డిటిసిఎస్ హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, సిఐ నరసింహులు, డీలర్లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

...మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు



**చింతపల్లి,4సెప్టెంబర్,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గడియగౌరారం గ్రామంలో ఇటీవలే నారిమల్ల యాదయ్య మరణించడంతో కుటుంబం ఆర్థిక పరిస్థితి చిన్నభిన్నం కావడంతో మృతుని భార్య నారిమల్ల వెంకటమ్మ వారి ముగ్గురు పిల్లలతో ఇబ్బందులు పడుతున్నారు.వారి కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా నిలిచి 10వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు క్వింటా బియ్యాన్ని అందించి తమ ఔదార్యాన్ని చాటు కున్నారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందం రావు, నాగమళ్ల గిరి,మాజి ఎంపిటిసి కంబాలపల్లి గిరి స్వాతి, గుణమోని జంగయ్య, ఆదిరాళ్ల కృష్ణయ్య, గుణమోని సైదులు, తుళ్ల రమేష్, కుంబాలపల్లి సైదులు, నారిమల్ల శ్రీను, నారిమల్ల మల్లయ్య,నారిమల్ల సుగుణయ్య, నారిమల్ల రామస్వామి,నారిమల్ల యాదమ్మ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జంగయ్య మృతి బాధాకరం

...ఉజ్జిని యాదగిరిరావు

**చింతపల్లి,4సెప్టెంబర్,ప్రభాతవార్త:** సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లపు లక్ష్మయ్య తండ్రి పల్లపు జంగయ్య మృతి బాధాకరం అని మునుగోడు మాజి ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు.మండల పరిధిలోని గోడకొండ గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త పల్లపు జంగయ్య బుధవారం మృతి చెందారు.ఆయన పార్థివ దేహానికి పార్టీ మండల కమిటి ఆద్వర్యంలో యాదగిరిరావు పూలమాల వేసి నివాళులర్పించి,మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.లక్ష్మయ్యను ఓదార్చి ఆయన కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్య క్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్‌రావు,గ్యార పరశురాములు, గ్యార పెద్దయ్య, కొడుదూటి సైదులు,గిరి వెంకటమ్మ, పి.ముత్యాలు, కె.ముత్యాలు, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



# భారీవర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి





**- గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యల తీసుకోవాలి**

**- రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు**

**మంథని - ప్రభాతవార్త:** గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో గ్రామాల్లో చెరువులు కుంటలు నిండిపోయి వరదలు వచ్చే ప్రమాదం ఉందని సంబంధిత అధికారులు ఎక్కడికక్కడే స్పందిస్తూ అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం మంథని గోదావరినది ఉదృతంగా ప్రవహిస్తుండగా ఆయన నదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తంచేస్తూ ఏలాంటి ఆస్థినష్టం, ప్రాణనష్టం జరుగకుండా ఎప ్పటికప ్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీవర్షాలు వరదలను ఎదుర్కొనటానికి ప్రభుత్వ యంత్రాంగం అన్ని విదాలుగా సిద్దంగా ఉందన్నారు. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో మన రాష్ట్రంలోని ప్రాజెక్టులకు వస్తున్న వరదను ఎప్పటికప్పుడు అంచనావేస్తు వరదనీటిని అధికారులు దిగువకు వదులుతున్నారని అన్నారు. మంథని మున్సిపల్ ప్రాంతంలో కాలువలు, మురికినీరును అక్కడక్కడ పేరుకపోయిన చెత్తాచెదారాలను వెంటదివెంట శుభ్రం చేయాలన్నారు. 5రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో దొమల బెడద పెరిగేఅవకాశం ఉందని దీనితో ప్రజలు వ్యాధుల బారిన పడడే అవకాశం ఉన్నందున ప్రభుత్వ వైద్యులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అదేశించారు. గ్రామాల్లో విషజ్వరాలు ఎక్కువగా ఉండే గ్రామాల్లోనే వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా నియోజవర్గంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన ఆదేశించారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి, కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, నాయకులు పాపారావు, మాజీ ఎంపిపి

# అన్నదాన సత్రం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**- రాజన్న ఆలయ ప్రాంగణంలో స్థలాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్**





**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం సన్నిధిలో అన్నదాన సత్రం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలోని శివార్చన మండపం వద్ద సత్రం నిర్మాణానికి స్థలాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆలయ ఈవో వినోద్ రెడ్డితో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాటడారు. బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తాను ఇటీవల స్వామివారి దర్శనం సందర్భంగా చేసిన ప్రకటనలో భాగంగా ఈ రోజు స్థల పరిశీలన చేశామని తెలిపారు. రాజన్న భక్తులకు సులభంగా, వేగంగా దర్శనం, వసతి, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని విమర్శించారు. బ్రేక్ దర్శనం అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే భక్తులకు నిత్యం అన్నదానం అందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రోజుకు 15వేల మంది భోజనం చేసేలా భవనాన్ని నిర్మించేలా ప్రతిపాదనలు రూపొందించాలని, ఈ శనివారం లోగా అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, ప్రొటోకాల్ పర్యవేక్షకులు అవోక్, ఎడ్ల శివ సాయి తదితరులున్నారు.

# మట్టి విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం వినాయక చవితి పండుగ పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రతి సంవత్సరం గణేష్ చతుర్థి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలని ప్రతి జిల్లాకు పంపిణీ చేయడం జరుగుతుంది. జగిత్యాల జిల్లాకు 2000 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రసాయన విగ్రహాలతో చెరువులు, కలుషితం కాకుండా మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించి చెరువులను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద పిలుపునిచ్చారు. దీనికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎవో తెలంగాణ కాలుష్యం నియంత్ర మండల తరపున కనక జ్యోతి, అసిస్టెంట్ సహాయక శాస్త్రవేత్త కలెక్టరేట్ సూపరెంట్ డి.డబ్ల్యూ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులకు పోషక ఆహారంతోపాటు నాణ్యమైన విద్య అందించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**రుద్రంగి, ప్రభాతవార్త:** రుద్రంగి మండలం అంగన్‌వాడీకేంద్రాల్లో చిన్నారులకు పోషకాహారంతోపాటు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రంలో 1లో విహెచ్‌ఎస్‌ఎస్‌ఎన్‌ఎ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషక ఆహారం యొక్క ప్రాముఖ్యత, గర్భిణీ మహిళల రక్తహీనత, పెరుగుదల, తల్లులు, పిల్లలలోని పోషకాహారం, అంటు వ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలని అన్నారు. గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. అనంతరం చిన్నారుల బరువు, ఎత్తు కొలిచి, వారికి సంపూర్ణ పోషఖ ఆహారం అందించాలని అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం రుద్రంగి మండల కేంద్రంలోని శ్మశాన వాటిక, కేజీబివి పాఠశాలను పరిశీలించి, శ్మశాన వాటికిలో లైట్, వాటర్ ట్యాంక్, స్నానపు గదులు, డార్మిక్ హాల్‌తోపాటు అన్ని వసతులు కల్పించాలని, కేజీబివి పాఠశాల చుట్టూ



ప్రహరీ గోడ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డిఎంహెచ్ఓ వసంత రావు, సిడిపిఓ సుచరిత, తహశీల్దార్ శ్రీలత, ఎంపిడిఓ నటరాజ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ మమత, నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్, చెలుకల తిరుపతి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులతోపాటు గర్భిణులు, బాలింతలు తదితరులున్నారు.

# ప్రభుత్వ గడి పాఠశాల సందర్శన

**సియం బ్రేక్ ఫాస్ట్ ప్రారంభం**



**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ గడి ప్రాథమిక పాఠశాలను కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు బుధవారం సందర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందిస్తున్న బ్రేక్ ఫాస్ట్‌ను కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమ కోసం ఎంతగానో పాటుపడుతుందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఎస్ఎంసీ చైర్మెన్ పోతుగంటి మంగ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, నాయకులు పుప్పాల ప్రభాకర్, సంగ లింగం, మండల విద్యాధికారి గంగుల నరేశం, ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు సురేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీవేంకటేశ్వరాలయంలో పూజలు ...** పట్టణంలోని అతిపురాతనమైన శ్రీవేంకటేశ్వరాలయంలో కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నరసింహాచారి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. నర్సింగరావు వెంట పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, పెరుమాండ్ల సత్యనారాయణ, పుప్పాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రణవ్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** వివిధ ఆరోగ్య సమస్యల కోసం శస్త్ర చికిత్సలు జరుపుకున్న పలువురు బాధితులకు బుధవారం హుజురాబాద్ పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ప్రణవ్ బాబు పంపిణీ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎవరు ఆపదలో ఉన్న ఎలాంటి కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉంటానని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నదని, హుజురాబాద్ నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉందని, ఎవరు అధైర్యపడవద్దని అన్నారు. ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంక కొన్ని సంక్షేమ కార్యక్రమాలను రూపొందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేకల తిరుపతి, యేముల పుష్పలత, సందమల్ల బాబు, ఎర్ర రవీందర్, గూడెపు సారంగపాణి, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

